Regd No. M. 3289 విడిప్రతిక అణా Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 10245 జులై ౨౯వ తేది ౧౯౩౭ గురువారము అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౨ — త్రూపుబజారు హైద్రాబాదు - దక్కన్ — సంచిక ౨౪

శా. శ. ౧౮౫౯ — శ్రీ ఈశ్వర సం॥ ఆషాఢ బ॥ గురువారము — ౧౩ మహారేవరు ౧౩౪౬ ఫ.

భారతీయుల కనువిప్పు పాఠము

ఏబదియేండ్లలో జపానుబడసిన అభివృద్ధి

పారిశ్రామికమునందు జపాను ప్రఖ్యాతివహించుటయే గాక, విదేశములందు పోటీకినిలిచి, గృహస్థాశ్రమజీవనమున కవసరమగు వస్తువులన్నియు చౌకధరలకందజేయుచున్నది

కంచుకాగడాలతో శోధించినను దేశమునం దజ్ఞానులు, సోమరులు కనపడుటలేదు

జపానునందు చదువుకున్న వారి సంఖ్య ౧౦౦కి ౯౯.౪౮

భారతీయుల విదేశవస్తువ్యామోహము నిర్మూలముకానంతవరకు, దేశసౌభాగ్యమునకు రాజ్యము, కార్మికులు, ధనసాంప్రదాయులు సంఘీభావముతో, సానుభూతితో కృషసలుపనంతవరకు భారతదేశము బాగుపడజాలదు

భారతవర్షము బ్రిటిషువారికి పూర్తిగా స్వాధీనమై నూటయేబది సంవత్సరములైనది. ఈకాలభాగమునుండి వీరి పరిపాలనాధ్యక్షతము క్రింద కొనసాగుచున్నది. దేశము యభివృద్ధినొందినదని లోకవిదితము. ఈయభివృద్ధిని కన్నులార నిదర్శనపూర్వకముగా వీక్షింపగలిగినవారు జపానుదేశమునకేగి, గతయేబదివత్సరములలో ఆదేశము గడించినయభివృద్ధి జూడకుండ నుండజాలరనుట నిశ్చయము.

పట్టుదల

జపాను తనకవసరమగుయంత్రములు-మెషనరీ-స్వయముగా సిద్ధపరచుచున్నది. తనకర్మాగారములందు, గిర్నీలందు, మిల్లులందు వివిధమేలురకపు స్వచలనయంత్రములు, మగ్గములు ప్రవేశపెట్టినది. గమనశక్తి యంత్రములు, చాలునరకులు నిర్మించుచున్నది; స్వంతవిమానములు, నౌకలు, ఫిరంగిపడవలు, యుద్ధనౌకలు, టార్పిడోలు, జలాంతర్గాములు మొదలగు సైనికావసరములన్నియు తయారుచేయుచున్నది; ప్రపంచమందలి దూరదూరప్రాంతములకు పదార్థములు, ప్రయాణీకుల చేర్చుటకు స్వీయవ్యాపార నావలందించుచున్నది. దాని చేతయందు వస్త్రములు, పట్టు, విద్యుచ్ఛక్తి సంబంధకములు, చీనావస్తువులు, విసంతయంత్రపరికరములు—రేడియోసెట్లు—బైసికిళ్లు, మోటారుకారులు, గాయనసాధనములు, కర్పూర రబ్బరువస్తువులు, పనిముట్లు, ఆటవస్తువులు, ఫౌంటెన్‌కలములు, సబ్బులు, యిదియిదియనలేక గృహజీవనమున కవసరమగునవియన్నియు గలవు; వ్యాపారనిర్బంధములు, సుంకపుటాటంకములు గలిగింపబడుచున్నను ప్రపంచపదార్థములతో పోటీసలుపుటకు విదేశములకు విరివిగా సెగుమతి యగుచున్నవి. భారతవర్షమునకుసహజప్రకృతిసౌకర్యములనేకము లందుబాటులోగలవు; కాని అవసరములపరిపూర్తికి ఎక్కువగా విదేశీయోత్పత్తులపై నాధారపడుభాగ్యము కలిగినది. సైనిక, నావిక, వ్యాపారక అవసరములకు వలయు స్వచలనయంత్రములు, యింజనులు, మరలు, మిషనులు తయారుచేయుట కింతవరకేలాటి ప్రయత్నము నాలోచింపబడ లేదనుట నిశ్చయము. ఐశ్వర్యకనక ప్రవాహధారలు నిరంతరమున్యదేశాభిముఖములగుచుండుటచే సత్వర పారిశ్రామికాభివృద్ధి బహుదుస్సాధ్యము.

మాన్యసత్వాంతము

కారణముస్పష్టము. జపాన్ప్రజలు దేశాభిమానులగుటంచేత దేశముతో నేకమై తమజీవితములను దేశాభివృద్ధికి ధారబోయుటగలరు. దేశీయ పారిశ్రామికాభివృద్ధికి రాజ్యము, ధనసాంప్రదాయులు, కర్షకులు, కార్మికు లందరేకమై నైకమత్యముగలిగి పరస్పర సానుభూతి కృషి సలుపబడుచున్నది పూర్వమొకప్పుడు జపానునందు, భారతవర్షమునందుమాదిరి, మాన్యపద్ధతి-ఫ్యూడల్ సిస్టమ్- ప్రబలమంతమైయుండెడిది. ఈమాన్యభూస్వాములు తమ స్వాతంత్ర్య సంరక్షణార్థము లేక అధిపత్యసాపనార్థము తరచుగా పరస్పరము పోరాడుచుండిరి. క్రీ.శ.౧౮౬౮వ సంవ త్సరమున యీమాన్యభూస్వాములు తమయాస్తి నివహములకు ప్రతిబంధింపబడి; చక్రవర్తియాజ్ఞలకు శిరసావహించి సంయుక్త సామ్రాజ్యస్థాపనకు బువాదులవేసిరి. క్రీ. శ. ౧౮౬౮ సం॥న మికాడోసామ్రాజ్యప్రతినిధి ప్రభుత్వమ్ము స్థాపించుటకు, ప్రజాభిప్రాయానుసారము వ్యవహారములు పరిష్కరించుటకు, వర్తమానపరిస్థితులకనుసరింపలేని ప్రాచీన, మూఢపద్ధతులకు మొదలించుటకు వర్తమానకాగరకతయొక్కనందు తమదేశ మవ్యసామ్రాజ్యము లందరి తత్స్థానమధిష్ఠించుటకు వలయు సత్యమనార్గములవలంబించుటకు, వి ఆధారము మంచిదైనను సకల జ్ఞానోదయముకలిగించుట కొక గొప్పమహాసభ సమావేశపరచెను.

పునర్నిర్మాణము

కాలానంతరము దేశపరిపాలనము, పాశ్చాత్యపద్ధతులపై. పునర్నిర్మాణ మొనరింపబడెను దేశమంతయు, గవర్నరుల పాలనమునం దుంచబడు, నలుబదేడుపరగణాలలో విభజితమయ్యెను. ప్రతిపరగణాయందలి ప్రతి పెద్దగ్రామమునందు పురపారిశుద్ధ్యసంఘములు—మ్యునిసిపలుబోర్డులు—స్థాపింపబడెను. ఇవి పురపాలనముసలుపు నగరాధ్యక్షుని- మేయరు- యాధీనమునందుంచబడెను.

విద్యాప్రచారము

ఆరుసంవత్సరములపైప్రాయముబాలబాలికలకు వర్ణభేదరహితముగా నుచిత ప్రారంభికవిద్య దేశమునందంతట నిర్బంధక మొనరింపబడెను. "ఇకముందు దేశములో విద్యావిహీన కుటుంబములుగాని, అజ్ఞానులుగల కుటుంబములుగాని, కంచుకాగడాలతో వెదకినను లభించకుండునటుల విద్యాప్రచారము విరివిగా జరుగవలయును"ని చక్రవర్తిఫర్మానా ప్రకటించెను. క్రీ. శ. ౧౮౭౨ సం॥ పు ప్రకటితపరిపాలనా ప్రణాళికననుసరించి చక్రవర్తి ప్రణాళికబద్ధరాజయ్యెను. మరుసటిసంవత్సరము ప్రథమప్రతినిధుల సభలుగల సామ్రాజ్య సమావేశము జరిగెను. దేశాభివృద్ధికిదేముఖ్యకారణము. క్రీ. శ. ౧౮౭౨ సంకీన విద్యార్థులు తలిదండ్రులవిషయములో నిర్వహింపవలసిన పుత్రీయకర్తవ్యములు, రాజ్యసంబంధములో నిరవేర్చవలసిన విద్యుక్తధర్మములు, ప్రజాప్రేయము సమిష్టియభిమతము వృద్ధిపరచుటకు పలు పనులసినకృషి వివరించు విద్యావిషయ నిర్ణయపత్రము ప్రకటింపబడెను. నేడీవిధానములు గౌరవముతో ప్రతిరాజోత్సవమునందు పాఠశాలలలో చదువబడుచున్నవి.

విద్యాలయములు

జపానుదేశమునందంతటను ౨౬౦౦౦- ఇరువదారువేలు- ప్రాథమిక పాఠశాలలుగలవు. వీనియందు ఆరుసంవత్సరముల పైప్రాయముగలబాలబాలికలకు ఆరుసంవత్సరముల విద్యాప్రణాళికననుసరించి విద్య బోధింపబడుచున్నది. తత్ఫలితముగా నేడుదేశమునందు విద్యావంతులసంఖ్య ప్రతిశత ౯౯.౪౮ అనగా నూటికొక్కడైనను చదువురానివాడు దేశమునందులేడు. అందరు విద్యావంతులే! ప్రజలు వ్యవసాయమో, పారిశ్రామికోద్యోగమో, విద్యావిషయములందో, సారస్వతసేవయందో, ఉద్యోగికసంచలనములందో ప్రవేశించియుందురు. గ్రామములందేగాదు నగరములందుసహితము సోమరులు మచ్చుకైనను గానరారు. ప్రతివత్సరము ప్రాథమిక పాఠశాలలనుండి వెడలుచుండు ౨౦౦౦౦౦౦- ఇరువదిలక్షల- బాలబాలికలలో ప్రతిశత ౧౦ మంది బాలురు, ఉన్నత పాఠశాలలకు మాధ్యమిక విద్య నవలంబించుచుందురు. సాహిత్యము, శాస్త్రము, సాంకేతిక, వ్యవసాయిక, వాణిజ్య, వైద్య నిర్మాణ-ఇంజనీయరింగు- విద్యలు బోధించు విశ్వవిద్యాలయములు దేశములో ౪౫ గలవు. దేశమునందంతట స్వీయశోధన— సెల్ఫ్ఇన్వెస్టిగేషన్—పరిశోధనలు మిగుల ప్రోత్సహింపబడుచున్నవి.

విద్యుచ్ఛక్తి

క్రీ ౧౮౯౧ సంకీన బివాప్రవాహదమునొద్ద స్థాపింపబడిన జలయంత్రశాల అపశక్తియంత్రముతో దేశమునంతటను విద్యుచ్ఛక్తి వ్యాప్తమగుటవలన గ్రామమందలి గుడిసెసహితము విద్యుద్దీపముతో ప్రకాశవంతమగుటయేగాక దారులన్నియు విద్యుద్దీపములతో కళాకాంతములగుచుండుటచే జపాను దేశము చూడవచ్చిన విదేశీయులందరచ్చెరువొందుచుందురు. విద్యుచ్ఛక్తి పారిశ్రామికకృషియందు విరివిగా వాడబడుచున్నది, ట్రాంబండ్లు నగరములందు, పట్టణములందేగాక పెద్దగ్రామములందు పనిచేయు ప్రజాసౌకర్యమునకు నడుపబడుచున్నవి. అధికశక్తిగల రైళ్లు, బస్సులు, మోటారులతో ఎలక్ట్రిక్ రైళ్వే నడచుచున్నది; యాంత్రిక పరిశ్రమాభివృద్ధి కవసరమగు సౌకర్యములన్నియు సమకూర్పబడుచున్నవి. దేశమునందు ప్రప్రథమున క్రీ.శ. ౧౮౭౭ సం॥లో ప్రథమావిరశక్తియంత్రము నెలకొలుపబడినది. క్రీ.శ ౧౮౭౯ సం॥న నావికానిర్మాణ పరిశ్రమ ప్రారంభింపబడినది. వేయేల నేడు జపాను సత్పత్తిచేయజాలని వస్తువులుగాని, యంత్రములుగాని, మెషనరీలుగాని క్రియారూపమున నమ్మశక్యము కానవచ్చును.

కార్మికులు

ఇట్టి యమూల్యసౌకర్యములు-చౌకధరకు విద్యుచ్ఛక్తియందజేయుట, విదేశముల కంపబడుట మొదలగునవి-మిగుల అందుబాటులో కల్పింపబడుటచే దేశమునం దనేకచిన్నకర్మాగారములుగలవు. వీనియందు బాలికలు కృషిసలుపుచుందురు; పురుషులు కష్టతరమగు యాంత్రిక, నిర్మాణ, మొదలగు కర్మాగారములందుపనిచేయుచుందురు. ౫౦మంది కార్మికులకన్న తక్కువగాగల కర్మాగారములకు కర్మాగార శాసనములు నియమములు-ఫ్యాక్టరీలాజు-అన్వయములుకాజాలవు. పోలీసు-నగరరక్షకులు-ఇతర పరిపాలనాయంత్రమందలి నిరోధకులంతమాత్రము దుష్ప్రవర్తనము లేదు. అచ్చటిప్రజలు సహజముగా సత్యవంతులు. ఉపకారులు, దయాళులు, శాంతచిత్తులు, సరసులు, విశ్వాసపాత్రులు. అచ్చటబాలికలకు ౧౯సం॥లోపల గా వివాహము నిషిద్ధము; కృషీవలులు తమ బాలికలనువార్షపూర్వకముగా కర్మాగారములకంపుచుందురు. అచ్చటవారికి ఆహారము, నివాసము, సబ్బుస్నానము, సంవత్సరమునకు రెండుమారులు దుస్తులుచితముగా -నిర్ణీతమగువేతనములతో ఇవంతగాహెచ్చుగావందున-నొసగబడుచుండును.కృషియందు బాలికలు కనబరచు చురుకుదనము, సామర్థ్యము, భక్తి, యితరదేశములకన్న ఎక్కువగాగలదు, కొద్ది వేతనముతో వీరు తమకర్తవ్యనిర్వహణ మొనరింతురు.

౨వ పేజి చూడుడు

భారతీయుల కమూల్యపారము

(మొదటిపేజి తరువాయి)

చుండుట పెద్దకర్మాగారములందు మిల్లులందు సహితము యజమానులు కర్మకులకొరకు ఇండ్లు కట్టించి యిచ్చుచున్నారు. ఆ యజమానులొసంగిన మహారముక్రింద వ్యవకలించుటగలదు దీనివలన కార్మికులవసరముగా తమ సామాన్యపయనము ఆహారముల, నివాసములకేఁటయందు వృథాపరచు కార్మికులయ మరియుదినుండి సాయంకాల మైదుగంటలవరకు, మధ్య గంటకాల మాహారమునకు వలి, కర్మాగారములను స్వయముగా భావించు భక్తిపూర్వకముగా కృషిసలుపుట యే దేశమునందు కనబడుచున్నది

చౌకవస్తువుల ఎగుమతి

దేశమంద చౌకమూలమునుండి మరొకమూలకు జరుగు దిగుమతి దిగుమతుల కెటి యాంతరిక సుంకములు విధింపబడవు దేశమందలి కోరి అధిక వ్యాపారసంఘములు తయారుచేయబడిన వస్తువుల, పదార్థములనైకొని శక్తికొలది నానాదేశములపై విక్రయించుటకు ప్రయత్నించుచుండును ఇట్లుత్పత్తి యుత్పత్తిపదార్థములు నాణ్యత,యోగ్యతయందు మెరుగౌ, బ్రిటిషువారి సరకులతో సామ్యములై యుండిమందును, కాని ప్రపంచ విక్రయశాలలందు విదేశపు పోటీలను నిలుచుటకై చౌకతరగతి వస్తువు లంపబడుచుండును ఉన్న తరగతి పదార్థములు హెచ్చువిలువగలిగియుండుటచే విదేశీయులు పోటీయందు నిలకడ యార్జనములు కొనజాలకున్నవి

విద్యుత్సౌకర్యములు

రాజ్యము, ప్రజలు, కార్మికులనేకమై స్నేహభావముతో పారిశ్రామికాభివృద్ధికి గమింగనిది భారతవర్షము పారిశ్రామిక మగుటకవకాశములేదు. జపానుదేశమునందు పరిశ్రామికాభివృద్ధిక రాజ్యమునిర్వహించిన భాగ మగణనీయము కాదు విద్యుచ్ఛక్తిని విరివిగా వ్యాపింపజేసి చవుకగా అందజేయవలయును దేశమునందు నేకనదులు ప్రవహించుచుండుటవలన సులభముగా జలయంత్రములస్థాపించి మూలమూలలందలి గ్రామము లనేకహితము విద్యుచ్ఛక్తినందజేయుటకు వీలుగలదు జపానుదేశమునందు విద్యుచ్ఛక్తి పారిశ్రామిక కార్యములకు తపైసలకొక యూనిట్టుప్రకారము యివ్వబడుచున్నది దోపము, గృహములు, గుడిసెలు, అంగడులు మొదలగునవి యన్నియు రాత్రులందు విద్యుద్దీపములతో ప్రకాశమానమగుచున్నవి

మార్పు

దేశమభివృద్ధి గాంచవలయునన్న రైల్వేను జాతియసంస్థగా తక్షణమే మార్చి విదేశముల కేగుచున్న లాభములను రాజ్యమునకు చెందునట్లు నొనర్పవలయును. దేశమునందుత్పత్తి చేయబడు సరకులకు చౌకయైన స్థలాంతరసౌకర్యములు, చౌకగానుండంత దేశీయ సుంకపురేట్లు, తమ్మరైల్వే చార్జీలమధ్యలో నిక దేవలయును జపానులో పెట్రోలు గ్యాలన్ అయిదణాల కమ్మబడుచున్నది, అద్దెకునడుపబడు బస్సుల, మోటారుకారుల సంఖ్యచాలా గలదు

ఋణవిముక్తి

దేశమునందు దేశీయులవలన ఋణము గైకొని విదేశీయఋణము చెల్లించుటముఖ్యము దేశమునందినము, బొగ్గు,సేము, ఖనిజోత్పత్తుల సౌకర్యము లవసరపూర్తి కందుబాటులోనుండుచున్నందున వలయు స్వచలనయంత్రములు, గమనశక్తి నరలు, మెషనరీలన్నియు దేశమునందే తయారుజేయ మొదలిడవలయును వ్యాపారకనౌకానిర్మాణమును నెక్కువగా ప్రోత్సాహపరచి స్వదేశ విదేశములందుత్పత్తి పదార్థముల వ్యాపారమునకు వలయు సౌకర్యములు కలిగించవలయును, దేశమునందు దేశీయసరకులపై సమయసమయములందు విధింపబడుచున్న సుంకములతీసివేసి యవసరస్థలములందు సంరక్షక సుంకములువిధించి పరిశ్రమను ప్రోత్సహించు చు వృద్ధిచేయవలయును

ఉపేక్షాఫలము

దేశము పారిశ్రామిక వంత మొనర్చుటకు, చిన్నపరిశ్రమల ప్రోత్సహించుటకు రాజ్యము సఫల కర్తవ్యము మోపుము సాంకేతిక, పారిశ్రామికవిద్యల నభ్యసించుటకు జపానువిద్యార్థులను విదేశములకు పంపుచుండెను రాజ్యమొకవేళ సాయముచేయ నిశ్చయించిన యాంధ్ధయే యీదేశమునందవలంబింపవలయును. బ్రిటిష్ వాణిజ్యాభిమానము పూర్తిగా రాజ్యమును వాక్రమించుకొనియుండుటవలన భారత దేశమునమూలధనము నదియొక భ్రమగాగలదు దేశమందలి పంచదార, అగ్గిపెట్టెల, గ్లాసు పరిశ్రమలకు ప్రోత్సాహముగాని, సంరక్షణగాని కలుగనందున యవి పట్టు చిక్కుటకు పూర్వమే చిక్కులపాలగుటయేగాక వినాశచిత్రము ను డింకించుచున్నవి.

మొక్కుబడులు

జపానుదేశము తనయుత్పత్తి సరకుల వీలగునంత తప్పురేట్లపై స్థలస్థలములకు చేర్చవలయునని వ్యాపారశాఖలకు, రైల్వేకు సాయపడమొనగుచున్నది. ఇక భారతదేశమునందో రైల్వేచార్జీ లమితముగాగలవు విద్యుచ్ఛక్తిగాని,పెట్రోలుగాని జపానునందు లభించునట్టుల చౌకధరలకు చిక్కుటలేదు విదేశములనుండి తెప్పింపబడు యంత్రములకు మెషనరీలకు విపరీతపు చార్జీలౌనగుటయేగాక స్థాపనకు పూర్వమే సుంకశాపుభవారి ముడుపుకట్టవలసి యున్నది విదేశీయుల పోటీకిదాంతవరకు జయమొందునో నిశ్చయించుటకు పూర్వమే యీ మొక్కుబడులు చెల్లించుటదుర్భరము

విద్యాసౌకర్యముల యావశ్యకత

నిజముగా అభివృద్ధిగాంచవలయునన్న దేశమునందారుసంవత్సరముల వయస్సుగల బాలబాలికల కుచితవిద్య నిర్బంధపరచవలయును అనగా ఉచితప్రాథమికవిద్య నిర్బంధముగావలయును. జపానునందున్నట్టుల విద్యార్థుల ఆరోగ్యము, శారీరకవృద్ధి ముఖ్యముగా గమనించుటత్యవసరము వృత్తి, సాంకేతిక, పారిశ్రామికవిద్యలకై ప్రత్యేక సౌకర్యము లందుబాటులో కలిగించవలయును వీని సాఫల్యతకు రాజ్యము అవసరమున్న, విద్యాపన్ను విధించు ఆ ధనమంతయు ప్రత్యేకముగా యీవిషయమునకై వ్యయపరచవచ్చును విద్యను ఆమూలముగా స్వజాతీయపరచి జాతీయభావమే గాదు జాతీయోత్సాహము దేశభక్తిపూరితమై, అవసరమున్న దేశమునకు ప్రాణమర్పించుటకు ముందంజవేయు శక్తివంతమును, ఆరోగ్యకరమును జాతిని పోషించుటకెక్కువ ప్రయత్నములు సలుపవలయును.

వాస్తవిక అభివృద్ధి

విద్యామూలాధారములు విస్తృతములైయుండవలయును, విద్యార్థికితన ప్రాథమిక దశానంతరము, సాంకేతిక, శాస్త్ర, వృత్తి, సారస్వత ఔద్యోగిక విద్యలభ్యసించుటకు సంపూర్ణానుకూలములు కలిగియుండవలయును విదేశములందు సాంకేతిక, పారిశ్రామికవిద్యల నభ్యసించుటకు విద్యార్థులబంపి శిక్షనిప్పుటకు ప్రోత్సహించుచుండవలయును నానాదేశములందు కృషిని కార్యరూపమున విలకించుటకు, పారిశ్రామికసంస్థలందు అప్రెంటిస్ గా పారిశ్రామికులతో కలసి కృషిసలుపుటకు వలయు సౌకర్యములేర్పరచవలయును జపానునందలి ప్రతిముఖ్యపట్టణములందు సరకులవిక్రయమునకు, వ్యాపారమునకు శాఖీయగిడ్డంగులు గలవు సమిష్టి ఆదర్శసాఫల్యతకు రాజ్యము, ధనసాంప్రదీయులు, కార్మికులు సంఘీభావముకలిగి పరస్పరసానుభూతితో కృషిసలుపనంతవరకు దేశమునందు వాస్తవిక అభివృద్ధిసిద్ధించుట యసంభవము

సరసవిక్రయ, పరస్థలములకు చేర్పు సౌకర్యములు కలుగనంతవరకు చిన్నపరిశ్రమలు వృద్ధియగుటకవకాశములేదు, రాజ్యసంరక్షణ సహాయములు కలుగనంతవరకు పెద్దపరిశ్రమలు వృద్ధిజెందజాలవు భారతీయపరిస్థితుల కనుకూలించునట్టుల నాణ్యము మారవలయును; దేశీయసరకుల నెగుమతికి, విదేశీయ దిగుమతివానికన్న నెక్కువసాయమవసరము. పరిశ్రమలు ప్రాథమికదశయందుండు నంతవరకు సంరక్షణసుంకమత్యావశ్యకము పారిశ్రామికపద్ధతియందు వాస్తవిక అభివృద్ధికలుగవలయునన్న విదేశయంత్రముల, సరకుల భారతస్వాతంత్ర్యము, విదేశములకు నిరంతరము నిరాటంకముగా ప్రవహించుచున్న భారతీయకనక ప్రవాహము తక్షణమే యరికట్టబడవలయును. దేశీయ నిర్మితసరకులతో, స్వదేశపదార్థములతో యవసరములు పూర్తిగావించుకొని జాతిని స్వష్టింపవలయును దీనివలన వెంటనే విదేశనిర్మితవస్తువుల వ్యామోహముల యభిరుచినిర్మూలముగాదు దానాశ్రీవృద్ధి విశ్వసింపడుటకుపూర్వము పండితస్త్రీపురుషులెల్ల దేశాభిమానమంతరించుట ప్రథమ కర్తవ్యము.

—హిందూ

తెలంగాణా వార్తలు

కొలిపాక

(స్వకీయ విలేఖరి)

౨౦-౧౦-౪౬.

కాలస్థితి

ఈసంవత్సరము మృగశిర, ఆర్ద్రకార్తె వర్షము కురియలేదు. పునర్వసులో కురిసినవర్షమునకు పునాసపైరులు విత్తినారు. ఆరుకోలాలనుండి ఒకచేయుకురుపడి నిన్నటినుండి తగ్గినది. పశువులు రోగపీడితులైయున్నవి. చైత్రపౌర్ణమికి కురిసినవర్షముచే చెరువులు నిండియుండెను, అదియే ఆధారము చేతనే వరిపైరులువేసిరి. ఇప్పుడు నీరుతగ్గిపోయినది. రైతులు వర్షముకై నిరీక్షించుచున్నారు.

శ్రీ సోమేశ్వరాలయము

సుమారు రెండు సంవత్సరములనుండి శ్రీ సోమేశ్వరాలయమునందు పూజారులగు తమ్మళ్ళు సదాచారులుకారనియు, జంగములు పూజగావించుచుండిరి. ఇట్టిఏర్పాటు గ్రామ పెద్దలు గావించియుండిరి. తమ్మళ్లు సర్కారులో విన్నవించుకొనగ విచారణ జరుగుచుండెను. గ్రామాధికారులు మొన్నరాత్రి తమ్మళ్లకును, జంగములకును, అంగీకారముగా నుండునట్లు పరిష్కారము గావించిరి. ఈ సందర్భమున జాగీరుయిలాకా మహాసబులగు సాహెబు రాయిగారు వచ్చియుండిరి-మా తెహుదీలో మురాఫాచేసిన గ్రామరైతులు గ్రామాధికారులుచేసిన పరిష్కారమ్ముప్రకారము దరఖాస్తునిచ్చిరి దీనిప్రకారము దేవాలయ అదాయములో సగపాలు తమ్మళ్లకును సగపాలు జంగములకిచ్చునట్లు ఏర్పాటు గావింపబడెను. పూజ సదాచారులైన తమ్మళ్లే చేయునట్లును, జంగము నిగ్రాని చేయునట్లును, జాతరా సమయమున యిరువురు కలిసి దేవాలయాభివృద్ధికై పాటుపడునట్లును, తీర్మానింపబడెను.

ఇట్టిపరిష్కారమునకు సంతసించి నిన్న శ్రీ సోమేశ్వరస్వామివారికి పూజ గావించి సేవ తీయబడెను. స్థానికాధికారులకు, మహాసబుగారిని, గ్రామపెద్దలను పూజారులు దేవాలయమున కాహ్వానించి తేనీరుతో సత్కరించిరి. మహాసబుగారు పూజారులకు హితవొసగి ఆలయాభివృద్ధికై పాటుపడుటకై హెచ్చరించిరి. పెద్దలపరిష్కారమునను సరించి సర్కారు జాగీరువారిచే ఉత్తరువు జారీచేయించెదమని సెలవిచ్చిరి.

ఆంధ్రభాషా నిలయము

జహీరాబాదు ఆంధ్రభాషానిలయము ఈసంవత్సరారంభమునుండి నడుపబడుచున్నది. ఆంధ్రమహాసభాధ్యక్షులు యీపురమునకు విచ్చేసి ప్రముఖుల హెచ్చరించుటయే దీనికికారణము. ప్రస్తుతము గ్రంథాలయమునకు గోలకొండ, రహబరు, ప్రజామిత్రవచ్చుచున్నవి. చందాదారులెవరులేరు. కాని అభిమానులొసగినవిరాళములతో నడుపబడుచున్నది-ప్రస్తుతము గోంగిరెడ్డి, శంకరరెడ్డిగారు అధ్యక్షులు. డి.సోమనాధశర్మగారు కార్యదర్శులు. కార్యనిర్వాహకులు దీక్షతో పనిజరిపిన అభివృద్ధికిరాగలదు.

రైల్వే బస్సు

ఆలేరునుండి సిద్దిపేట బస్సు ఈపురముమీదుగాపోవును. ఇపుడు రెండుబస్సులు పోవుచు వచ్చుచున్నవి. కాని సకాలమునకు నడువవు ఆలేరునుండి సకాలమునకురాదు, బస్సునడుపువేళ కండక్టరు ఇష్టాధీనమైయున్నది. బస్సు ఆలస్యమైనన్న ఒకరోజు ఆలేరు చేరువరకు రైలు బండిదొరకదు-ఒకరోజు బస్సుచేరువరకు రైలు టికట్టు యిచ్చు సమయము దాటిపోవును. రైల్వే బస్సులైనచో యెన్నియో సౌకర్యములు కలుగునని ఆశించిన ప్రజలకు యిపుడు నిరుత్సాహము కలుగుచున్నది. కనుక రైల్వే అధికారులు శ్రద్ధవహించినచో బాగుగానుండగలదు.

—

వేములవాడ

(స్వకీయవిలేఖరి)

౧౫-౧౦-౪౬.

మూడుదినములనుండి వర్షములుపడుచున్నవి. వేములవాడకు కట్టి యొకనదికలదు. ధారాళముగా ప్రవాహమువచ్చుటచే రాకపోకలకు ప్రజలకిబ్బందికలిగినది. ఈగ్రామము మహారాజాబహద్దరుగారి స్టేటుకు సంబంధించిన కరీంనగరంనుండి కామారెడ్డికిపోవురోడ్డు ఈగ్రామమునకు దక్షిణదిశగా సుమారురెండుమైళ్లపైగలదు. బ్రాంచిరోడ్డు ఇంతవరకువేయబడలేదు. చాలా (అత్యంత) అవసరము. దీనికై నదిపై వంతెన నిర్మాణము కావలసియుండును. నైజాం ప్రభుత్వాధికారులును స్టేటుఅధికారులును ఆలోచించి ఈపనిచేసి ప్రజలకుసౌకర్యము లభింపజేయుటయుక్తము. ఏటేట మహాశివరాత్రికి యుత్సవము (తిరుణాల) జరుగును-అనేకప్రాంతములనుండి జనము తండోపతండములుగా వచ్చుచుందురు-కాన రోడ్డునిర్మాణ మత్యంతావసరము-

గ్రామ పారిశుద్ధ్యము

గతసంవత్సరము ఇదేకాలములో గ్రామ పారిశుద్ధ్యవిషయమై గోలకొండపత్రికాద్వార సూచించియుంటిమి-కాని దీనికెవరును తగిన శ్రద్ధపూనలేదు-కలరావ్యాధి అప్పటికే ప్రాంత్యస్థలములలో గలదనియు శ్రద్ధబూని కాల్వలు, చెత్తకుప్పలు, వీధులు సీదునిలిచి కృళ్లుబయలుదేరకుండజేయుట ముఖ్యము-ఫలితము తేలికపూర్వమే-ఈపురమున కలరావ్యాపించి క్రమముగానాలుగుమాసములవరకు వీడినదికాదు. ఇప్పుడుకూడా అచ్చటచ్చట కలరా వ్యాపించినట్లు తెలుపబడుచున్నది- కావున పైవిషయము గురించి శ్రద్ధబూను టత్యవసరము-

అపాయము

గ్రామమునందచ్చటచ్చట ప్రాతపడిన ఇండ్లు గలవు పాలకవర్గముదృష్టి నిదైపుప్రసరింపవలసినయవసరము గలదు-ఏలనన మొన్నటిదినము యొకరిఇంటిలో తనతల్లి తన[3]బిడ్డలతో భోజనము చేయుతరి అడ్డగోడపడి ఒక బిడ్డ పూర్తిగాకప్పబడిపోయినది-తక్కినవారికి దెబ్బలు తగిలినవి-మట్టిలోకప్పబడిపోయిన బిడ్డనుకూడ తీయబడి చికిత్సానంతరమందరు సురక్షితముగానున్నారు-ప్రాతగోడలను తీయించకున్న అపాయకరము.

క్లబ్బు

"శ్రీ మేశ్వరక్లబ్బు" యొకటికలదు-పలువురు పలుకుబడిగలపెద్దలు, అధికారులు యీ సభ్యులుగానున్నారు-వీరియభిమానమున క్లబ్బుముందు అభివృద్ధికిరాగలదని నమ్మకము.

పోలీసు

క్రొత్త పోలీసుఅమీనుగారు పనిచేయుచున్నారు-డ్యూటీలో శ్రద్ధగా రాత్రింబవలు విసుగులేకనున్నారు: మొత్తముపై ప్రజాసౌఖ్యమునుగురించియే వీరిదృష్టిగలదు-రక్షకాధికారులిట్లుండుట మాయొక్క అదృష్టమనక తప్పదు.

—

ఆవనూరు

ఇది సిరిసిల్లతాలూకా యందలి గ్రామము. గృహసంఖ్య ౨౦౪. జనసంఖ్య ౧౧౯౩.

గ్రామపారిశుద్ధ్యము

పూర్వమొకప్పుడు పారిశుద్ధ్యమునుగురించి గోలకొండపత్రికలో వెలువడగా అధికారులు గమనించి తహశీలుకువ్రాసిరి. తహశీల్దారుగారు గిర్దావరుకు వ్రాసిరి. కాని అదిఅంతవరకే నిలచిపోయినది. గ్రామమునందు మురికికెంటలు, కోష్టియున్నది, మురద యథాస్థితియందేగలదు. మార్పుమియులేదు. దీనివలన గ్రామమందు దుర్గంధము ప్రారంభమైనది. రోగములు ప్రారంభమగునేమో!

టప్పాఖాన

గ్రామములోటప్పాఖానయేర్పరుచుటకుప్రజలు దరఖాస్తుపెట్టుకొనిరి. తపాలాశాఖాధికారులు ధరావతుక్రింద కొంతధనము చెల్లించిన నిర్ణయించెదమని తెలియజేసిరి. ఇచ్చట చక్కనిరాజడియుండునని తిరిగి అధికారులకు తెలుప అమీలుగారువచ్చి విచారించివెళ్లినారు. ఈ ౨౦ శతాబ్దములో టప్పాసౌకర్యము లేకయుండుట నాగరకతయేమో!

పాఠశాల

సహాయపాఠశాలయందు విద్య శ్రద్ధతో గఱపబడుటలేదని పత్రికలో ప్రకటించినపిదప ప్రభుత్వమువారొక యుపాధ్యాయుని నియమించిరి. ప్రస్తుతము బాలురసంఖ్య ౭౦ గలదు. ఒకయుపాధ్యాయునితో పూర్తికానందున ప్రజల న్యాయముతో మరొకరు నియమింపబడి బోధించుచున్నారు. విద్యాశాఖాధికారులు పాఠశాలయందలి అభిప్రాయముల పుస్తకమునందు విద్యార్థులసంఖ్య, విద్యావిధానము, ఉపాధ్యాయులశ్రద్ధ తృప్తికరముగాగలదని వ్రాసియున్నారు. కాని యింకను దీనిని లోకల్బండు అధీనము చేయకుండుట శోచనీయము-

దారులు

కరీంనగరము, కామారెడ్డిరోడ్డుకు గ్రామములందుమైళ్లదూరము- రోడ్డువరకుగల దోవయంతయు బురదగానుండుటయేగాక రాకపోకల కశక్యముగానుండుచుండుటచే రోడ్డువేయించుటకు పలుసారులు మొఱపెట్టుకొనిరి-లోకల్బండువారికొన్యమునకు గడంగమని దెలుపుటవలన తాలూక్దారుగారికి తిరిగి రైతులు వ్రాసినారు. ఫలితమింకను దేలలేదు- అధికారులెప్పటికి తమదివ్యదృష్టిని నగరములపై పట్టణములపై ప్రసరింపజేయుచుందురుగాని గ్రామములవిషయములో యేమాత్రము శ్రద్ధబూనకుండుట కెందుకో? గ్రామములు బాధపడుకాలమెన్నడో?

మొగిలిగిద్ద

[ఒక విలేఖరి]

స్త్రీ హరికథ

ఈమధ్య తెనాలితాలూకా వాస్తవ్యురాలును గుంటూరు శారదానికేతన ఉపాధ్యాయినియగు శ్రీమతి పతారంజనీదేవిగారు ఈగ్రామమునవచ్చి మూడురాత్రులు శారదాబిల్లు యొక్క సదుద్దేశ్యము, రజస్వలానంతర బాలికావైధవ్యవివాహములు, అవశ్యాచరణములయొక్క ప్రాముఖ్యతనుగురించి,కేవలము ఉపన్యాసపూర్వకముగానుండకుండ శ్రోతలను రంజింపజేసి, మనస్సునకు ఇంపుఅగునట్లు పూర్వచరిత్రలపతివ్రతల ప్రమాణములతోను; గాథలతోను; పండితపామరులకు విశదమగునట్లు హరికథాపూర్వకముగా చక్కనిసంగీతనృత్య వాద్యవిశేషములతో, తమ స్వకల్పనకవితానిపుణతతో ఆనందింపజేసిరి వీరు ఈనిజాంరాష్ట్రిగ్రామములలో సంచారము ఇంకాకొంతకాలము చేసెదరని తెలియుచున్నది. వీరు చక్కని గ్రామ్యభాషకీర్తనల వినిపించిరి.

బోధ

ఈగ్రామమునందున్న బాలికా పాఠశాలయందు పతివ్రతాధర్మములు బాలికలధర్మములు చక్కగాబోధచేసిరి. సుమారు ఒకవందమంది స్త్రీలువచ్చి విని ఆనందించిరి.

భక్తసమాజము

గ్రామమునసెలకొనియున్న శ్రీ మృత్యుంజయ వేణుగోపాల భక్తభజనసమాజమువారు చాలాశ్రద్ధాభక్తులతో, ప్రోత్సాహముతో వీరి అతిథ్య హరికథాఖర్చులు సమాజఫండునుండి యేఖర్చుపెట్టిరి.

ఆకస్మిక మరణము

ఈతాలూకాయందలి ఖుదావందపురములో విద్యాపోషకులు, రైతు క్షేమాభిలాషులు, ప్రజాసేవకులు, ప్రభుత్వానుగ్రహపరులగు శ్రీ అంతిరెడ్డిగారు ౧౮ సహోదరులోజూన ఆకస్మికముగామరణించిరి. వీరు గ్రామమునందు పటేలుగానుండినను ప్రజాసేవ మరచియుండలేదు. గ్రామమందు వీరుస్వయముగా పాఠశాలస్థాపించి హానిశ్యయమంతయు స్వయముగా భరించుటయేగాక విద్యార్థులకు పుస్తకములు పొందగునని యొప్పించుచుండిరి. వీరి మరణమువలన గ్రామమువారికి చాలానష్టము వాటిల్లినది.

కరీంనగరము

[ఒక విలేఖరి]

కలరా

౨౦-౧౮-౪౬

ఏకారణంబుననో వాంతులచే విద్దులవచ్చినంతనే పలువురు కరీంనగరములో కాలరా యున్నదనువదంతి గలిగి జనులు కలభీతాహులైరి. కాని కలరావ్యాధి కరీంనగరములో లేదనవచ్చును.

ఇల్లుగూలుట

శ్రీ మానవాడినరహరిరావు వకీలుగారి యొక్కయతనిని యొకయింటిలో యొనమిదడ్లు రాత్రియుంచబడెను. వర్షాపిడివలన ఇల్లుగూలి ఎద్దులుచనిపోయినవి. దీనివలన చాలానష్టముగలిగినది.

అధికారిమార్పు

ఇదివరకు సిరిసిల్లయందు సబ్ రిజిస్ట్రారుగానుండిన మహమ్మదు ఫసియొద్దీన్ గారు పరాందాకు మార్చబడిరి. వీరు ప్రజానుకూలురేగాక రైతుల యోగక్షేమములందెక్కువ శ్రద్ధగైకొనుచుండినందున ప్రజలందరు చింతిల్లుచుండినట్లు తెలియుచున్నది.

యాదగిరిపల్లె

ప్లేగుజాడ్యము లేదు

దేవస్థానపు మేనేజరుగారిట్లు వ్రాయుచున్నారు-

వరంగలుప్రాంతమందు ప్లేగుజాడ్యమారంభమై ప్రజలు రోగపీడితులగుచుండిరి- దర్శనార్థమువచ్చుభక్తులలో కొందరాప్రాంతమునుండివచ్చుటయు, వారు రోగపీడితులగుటచే యిచ్చటనుండువారు భయభీతాహులైరి- దీనివలన భక్తుల రాకపోకలందాటంకము కలిగెను కాని శ్రీ లక్ష్మీనృసింహస్వామి అనుగ్రహమువలన వారికారోగ్యము కలిగినది- అప్పటినుండి యింతవరకట్టిది తిరిగి ప్రబలలేదు- కావున భక్తులు యథాప్రకారము దర్శనార్థము నిరాటంకముగావచ్చి దేవతాదర్శనము చేసుకోవచ్చును-

కావలెను

భారతియిన్షూరెన్సు కంపెనీలిమిటెడ్ హైదరాబాదు బ్రాంచికిగాను యీక్రింది ఉద్యోగస్థులు కావలెను.

1. నెలకు బి.జి రుప్య 100/-జీతముమీద ఒకడివిజన్ యిన్స్పెక్టరు, నెల 1కి బి జి 50/-మీద 4 జిల్లా యిన్స్పెక్టర్లు వరంగల్ డివిజన్‌కు, వరంగల్, కరీంనగరం, ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలకు కావలయును.
2. నెల 1కి బి.జి రుప్య 100/-జీతముమీద ఒకడివిజన్ యిన్స్పెక్టరు బి జి. రుప్య 50/-మీద 4 జిల్లా యిన్స్పెక్టర్లు, ఔరంగాబాదు డివిజన్‌కు ఔరంగాబాదు, బీర్, పర్బని, నాందేడు జిల్లాలకు కావలయును.
3. నెల 1కి బి.జి రుప్య 100/-మీద ఒక డివిజన్ యిన్స్పెక్టరు, బి జి రుప్య 50/-మీద 4 జిల్లా యిన్స్పెక్టర్లు, గుల్బర్గా డివిజన్‌కు, గుల్బర్గా, రాయచూర్, ఉస్మానాబాదు, బిదర్ జిల్లాలకు కావలయును.
4. నెల 1కి బి జి రుప్య 100/-మీద ఒక డివిజన్ యిన్స్పెక్టరు, బి. జి రుప్య 50/-మీద 4 జిల్లా యిన్స్పెక్టర్లు, మెదక్ డివిజన్‌కు, మెదకు, మహబూబ్ నగరం, నల్లగొండ, బాగాతు (శేర) అత్రాఫ్‌బల్దా జిల్లాలకు, కావలయును.

దరఖాస్తులు యీక్రిందవారికి 5 ఆగష్టు 1937లోగా చేరవలెను

బ్రాంచి సెక్రటరీ
భారత్ యిన్షూరెన్సు కో. లిమిటెడ్,
61, జేమ్సుస్ట్రీట్, సికిందరాబాదు

కలరా కలరా

భయములేదు భీతిజెందకుడు

కలరాకు దివ్యౌషధము

విక్టర్ డ్రాప్స్ మిమ్ము కాపాడగలవు.

గ్రహణి, అతిసారము, కలరా రక్తవిరేచనములు, కడుపునొప్పులు అజీర్ణము వాంతిభేదులు మొదలగువాటిని తప్పక కుదుర్చును. రెండు మూడు మోతాదులు పుచ్చుకొనినచో కలరావలన కలుగు వాంతిభేదులుకట్టుకొనును. అనేకులు మావిక్టర్ డ్రాప్సును ఉపయోగించి ప్రాణముల కాపాడుకొని యోగ్యతాపత్రముల నొసగియున్నారు. కలరావ్యాధులకు వాడబడుచుండు ఔషధములలోకెల్ల మావిక్టర్ డ్రాప్స ప్రశస్తమైనదని డాక్టరులు పొగడుచున్నారు. మరియు అన్ని వయసులవారికి నిర్భయముగా వాడవచ్చును.

సోల్ యేజంట్లు విక్టర్ అండు కో
పెద్దగడియారం హైద్రాబాద్ దక్కన్
దవాఖాన, విక్టర్ అండుకో
సుల్తానుబజారు

సహారా ఎక్స్ట్రా

SAHARA
TRADE MARK
MADE IN GERMANY
GUARANTEED BLADE

శుభ్రమైన నున్నని క్షౌరములకొరకు సహారాఎక్స్ట్రా బ్లేడును వాడుడు.

5 బ్లేడ్లు గల పాకెట్ వెల 4 అణాలు
పోసుబాక్సు నెం. 154 బొంబాయి.

హిజ్‌మాస్టర్సు వాయిస్ గ్రామఫోనులలో

తగ్గింపు ధరలు

His Master's Voice

పేరు	మాడల్ నంబరు	మొదటివెల	తగ్గింపువెల
పోర్టబుల్	౧౦౩	రు ౧౦౦ లు	రు ౭౦ లు
రంగులలో చర్మముకప్పగలది	,,	,, ౧౧౦ ,,	,, ౮౦ ,,
మంచిపేటికలో	,,	,, ౧౧౦ ,,	,, ౧౦౦ ,,

అన్ని రకముల తెలుగుగ్రామఫోను రికార్డులు మావద్దదొరకును.
స్త్రీలువచ్చి చూచుటకు ప్రత్యేకమగు ఏర్పాటుగలదు.

బి. జి. చిమలి
౨౧
జాంబాగు, హైద్రాబాదు దక్కన్.

మంచిసౌకర్యము ద్వారమును

మాచెంత తెలుగు, ఇంగ్లీషు, ఉరుదు స్కూలు పుస్తకములు, ఆంధ్రగ్రంథములు, నవలలు, నాటకములు కావ్యములు, యక్సర్ సైజు నోటుబుక్కులు, స్టేషనరీసామానులు నగియిరా రసమయినధరలకు దొరకును

ఆంధ్రశ్రీకంపెని

నెం. ౨౦౦ సుల్తానుబజారు
హైద్రాబాదు-దక్కన్.

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో:— చందానంబరు తమకుపంపుపత్రిక పైన వుండును

అతడు ఆడుకొనుటకుగూడ అశక్తుడు యున్నాడు...

రా!
ఆడుకొందామురా!

నన్ను వేధించవద్దు
నేను
అలసిపోయినాను

అతడు ఎల్లప్పుడు చికాకుగా నుండును కాక అతి త్వరలో అలసట పొందును. ఆడుకొనుటకు గూడ యిష్టము లేదు.

వైద్యునితో ఒకమాట యెందుకు చెప్పగూడదు- బహుశః అతడు వదయినా సలహా యిచ్చునేమో!

పరవా లేదు- అతడు శీఘ్రముగా ఎదుగుచున్నాడు అయితే లేనట్టున్న బలమంతయు ఖర్చుపెట్టి తిరిగి దానిని పూర్తిచేయుట లేదు అందుచే నానాటికి శిథిలత బొందుచున్నాడు అతనికి హార్లిక్సునొసంగుము

పిల్లలు తమశక్తికిమించిన పనిచేసి అలసిపోయెదరు

పిల్లలు ఎల్లప్పుడు విసుగుగాను, అలసి బలహీనతగాను ఉన్నయెడల, వారుతమశక్తి నధికముగా వ్యయముచేయుచున్నారని గ్రహించుడు. బలహీనతవల్ల బాధపడుచున్నారు. పిల్లలుపెరుగుటకే శక్తి వ్యయమౌను. అదిగాక వారుఅధికము ఆటలాడుట,పరుగెత్తుటలో బలము చాలనష్టమై పూర్తిగాబలహీనతఏర్పడును.

అట్టిసందర్భములో హార్లిక్సును ఉదయమును, రాత్రిపరుండబోవునప్పుడును వాడుడు, పిల్లలుచురుకుగలిగి ఉత్సాహముగా ఉందురు.

హార్లిక్సులో పాలలోను,గోధుమ బార్లీలలోయున్న బలవర్ధక పదార్థములన్నియు ఉన్నవి గంజి పదార్థము లేదు.

HORLICKS

హార్లిక్సు బలమునొసంగును.

గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ర ఆషాఢ బ॥ ౬

గురువారము

సంస్కృత విద్య

"సంస్కృతమభ్యసింపక, మీరు కళాశాలల విద్యాధ్యయనము పూర్తి జేసి జీవితరంగమున కాలిడుట, మీరు మీపురాతననాగరికతను కాలద న్నుటకాదా?" అని మదరాసుప్రధానామాత్యులగు శ్రీ సి. రాజగోపాలాచారిగారు లయోలాకళాశాల సంస్కృత విద్యాసంఘపు ప్రారంభోత్సవ మునపలుపుచు, "మన రాష్ట్రమందు సంస్కృతభాషాపోషణకు నాచేనంతవరకు సాయ మొనర్చెద"నని సెలవిచ్చిరి. ఈవిధానమును సమర్థించుచు "పారంపర్యముగ వచ్చుచున్న నాగరికతకు మూలాధారమగు ఈభాషను నిర్లక్ష్యముచేయుటకన్న భారతీయుడుచేయు పొరపాటు మరొకటిలేదనియే నానమ్మకము." అనిబలికిరి. ఇందతిశయోక్తి యేమాత్రములేదు. జర్మనీ, ఫ్రాన్సు, అమెరికా మున్నగుదేశములలో సహితమీసంస్కృతభాష, ప్రాచీన భారత విజ్ఞానము సంస్కృతి (Culture) గ్రహింపదలచువారివలన ఆదరణబడసియుండ, ఈసంస్కృతవిద్యకు జన్మస్థానమగు భారతదేశమందుండవలసినంత యాదరణ, పోషణ లభించకుండుట శోచనీయము. వెనుకంజ వేసియున్న మనరాష్ట్రస్థితి దిలకింతము.

మనరాష్ట్రమందు విద్యాధికారులు సంపూర్ణముగ సంస్కృతవిద్యావిషయములో యశ్రద్ధులనవీలులేదు. ఉస్మానియా విశ్వవిద్యా పీఠపు ఐచ్ఛిక విషయములందు సంస్కృత మొకటిగాగలదు. నాలుగు సంవత్సరములకుపూర్వము సర్. అక్బర్ హైదరీగారు (ఇపుడు రైట్ ఆనరబిల్) వరంగలు కళాశాలయందుపన్యసించుచు "హిందువులకు సంస్కృతజ్ఞానము చాలముఖ్యమగుటంజేసి, యీకళాశాలయందు సంస్కృత విద్యాభ్యాసమునకు తగునేర్పాటుచేయదలచితి"మని సెలవిచ్చియుండిరి. మన విద్యాపరిపాలకులకు సంస్కృతవిద్యయం దాదరణలేదని మొనరనగలదు కాని దానిపోషణకై చేయబడిన ఏర్పాటులు సంతృప్తికరముగ లేవనవచ్చును. మెట్రికువరకు సంస్కృత విద్య బోధించుట కేట్టినేర్పాట్లుచేయక కళాశాల తరగతులలోమాత్ర మేర్పాటుచేయు ప్రయోజనరహస్య మతిగూఢము. అసలీ సంస్కృతము ఏర్పాటు వరంగలుకళాశాల, ఉస్మానియావిద్యాపీఠ కళాశాలలలో మాత్రమేగలదు. ఇంతకుమించి మనరాష్ట్రములో సంస్కృత విద్యాపోషణకు జరుగు ప్రభుత్వ సహాయమేదియు కనిపించకున్నది.

మనరాష్ట్రముకంటె చిన్నదగు మైసూరుసంస్థానములోనిస్థితిచూడుడు. ౧౯౩౫ జూనునెలతో అంతమగు సంవత్సరములో ఆరాష్ట్రమందు ౭౯ సంస్కృత విద్యాశాలలుండెను. అందు అన్నివర్ణములవారు కలిసి ౧౯౬౬ గురు విద్యార్థులుచదువుచుండిరి. ప్రత్యేకపాఠశాలలోనీవిద్యార్థులేగాక సాధారణపాఠశాలలలో ౪౪౦౦ విద్యార్థులు సంస్కృత మభ్యసించుచుండిరి. వీరలందరున్నత తరగతులలోని వారేకాదు, ప్రాథమికతరగతులలో ౭౭ మందియు, మాధ్యమిక తరగతులలో ౨౧౭౭ మందియు విద్యార్థులుండిరి. ఇంతకంటెచిన్నదగు బరోడారాష్ట్రమును చూతము. సాధారణపాఠశాలలలో సంస్కృతము ఏర్పాటు వివరముగా తెలియకున్నను, పురోహితులను, పురాణికులను, శాస్త్రులను తయారుచేయుటకు రూ ౩౫౦౦౦ల ఖర్చుతో నిర్వహింపబడు "రాజకీయ సంస్కృతమహావిద్యాలయ" మొకటియు సంస్కృతవిద్యను వ్యాపింపజేయు నుద్దేశ్యముతో స్థాపించబడి సంవత్సరమునకు రూ ౩౦౦౦ లు వ్యయము చేయుచున్న శ్రావణమాస దక్షిణపరీక్షల సంస్థయొకటి గలదు. బ్రిటిషిండియా సంగతటుంచి, మనకంటె చిన్నసంస్థానములెటుల కృషిసలుపుచున్నవో తిలకించుడు. మనకు సంస్కృతవిద్యా విషయ కొరత ప్రథమమున పాదునగరమందు జరిగిన ఐదవ ఆంధ్రమహాసభవారి దృష్టినాకర్షించుటచే, బహుజన సమ్మతముగ ఈక్రింది తీర్మానమామోదించ బడుట సంతోషకరము.

" మహావిద్యాపోషకులగు శ్రీ మ. ఘ. వ. నిజాము ప్రభువుగారు యీ క్రింది ప్రార్థనలను సఫలపరచెదరను ఆశతో ప్రభుత్వమువారి ద్వారా యీమహాసభవారు ప్రార్థించుచున్నారు.

(అ) ఉస్మానియా విశ్వవిద్యాలయముక్రింద నొక ప్రత్యేక సంస్కృతకాలేజి యేర్పరచి, పరీక్షల నేర్పరచవలెను,

(ఆ) రాష్ట్రమందలి సంస్కృతపాఠశాలలకు ఒకపాఠ్యప్రణాళిక నేర్పరచి, దానిని పైకాలేజీక్రిందనుంచి గ్రాంటులనొసగవలయును.

(ఇ) ప్రౌఢవిద్యార్థి వేతనముల నొసగి శాస్త్రపరిశోధనను ప్రోత్సహించవలెను"

ఈ తీర్మానమునుగూర్చి ప్రభుత్వమువారు ఆదరణభావముతో ఆలోచించగలరని నమ్ముచున్నాము. సంస్కృతజ్ఞానము మనరాష్ట్రములోనూటికె ౮౦ వంతులగల హిందువులకు చాల ముఖ్యమైనదని విశ్వసించు రైట్ ఆనరబిలు సర్. అక్బర్ హైదరీగారు ప్రధానమంత్రిగా గలరు. ఉదారాశయములుగల నవాబ్ మెహిదీ యార్జంగ్ గారు విద్యాశాఖకు మంత్రి. వీరిరువురి తోడ్పాటుతో మనరాష్ట్రమందు పునాదిలేని సంస్కృత సౌధమునకు గట్టిపునాదియైనను త్వరలో ఏర్పడునని యాశించుచున్నాము.

వరల్డ్ చాంపియన్ వెయిట్లిఫ్టరు
కలియుగ భీమ
ప్రొఫెసర్

లక్ష్మీనారాయణ నాయుడుగారు

వీరు కొంతకాలమునుండి రాజపేట యస్టేటు జమీందారులైన మ. రా. రా. శ్రీ. రాజా ఆర్కాట్ శ్రీనివాసరావు మొదలియార్ గారి యొక్కయు, నవాబు సాలార్జంగ్ గారి యొక్కయు పోషణలోనున్నారు. అట్టివీరిని కలిసికొనుటకై సంయుక్తరాష్ట్రమునుండి గొప్ప గొప్ప బహుమతులు పొందిన ప్రొఫెసర్ జాఫర్ గారు పోటీపందెమునకు వచ్చియున్నారు. వీరి బలప్రదర్శనములు జరుగు తేది వివరములు ముందు తెలుపబడును.

నూతన భవనము

రాబోవుసంవత్సరము నగర పురపాలకసంఘమువారి నూతనభవన నిర్మాణము పూర్తియగునని తెలియుచున్నది.

రాజ్యాభిషేక పతకము

ప్రభువుగారిఫర్మాను ప్రకారం మొకపతకము రాజా శంకర్ ప్రసాదు సదర్ మహాపట్ గారి కొసగబడినది-

శతవృద్ధు మరణము

బేగంబజారునందు నివసించుచుండిన జోరావర్ఖాయను ౧౨౩ సం॥ప్రాయముగలవాడు గతశనివారము మరణించెను-

రజతోత్సవ బహుమానాలు

రజతోత్సవ ప్రదర్శనసంఘమువారు నగర రక్షకశాఖవారికి ౨ వేలరూప్యములు బహుమానములనొసగుటచే శాఖాధికారులు జమాదారులకు, జవాండ్లకొసగిరి-

ప్రభుత్వ సభాధ్యక్షుల ఆగమనము

ప్ర. స- అధ్యక్షులగు రైట్ ఆనరబిల్ నవాబు సర్ హైదర్ నవాజుజంగుబహద్దరుగారు ౨౯ జూలై సాయంకాలము బొంబాయినుండి ౧ అగస్టు మధ్యాహ్నము బండిలో నగరమునకేతెంచెదరు-

పంచదార పారిశ్రామికాలయము

రెవిన్యూ శాఖామంత్రులగు టి- జె- టాస్కరు, నవాబు ఫఖర్ యార్జంగుబహదర్ చీఫ్ ఇంజనీరు డైరెక్టరులగు రాజా ధర్మ రాజగీర్జి, రాజా పన్నాలాలు, ఖాన్ బహద్దరుఆలావొర్దిన్, ఖాదిర్షా చిన్నాయిగారలు బోధనయందలి నిజాంషుగర్ ఫ్యాక్టరిని పరీక్షించిరి- జిల్లాతాలూక్దారుగారు వీరందరికి అల్పాహారవిందొసగిరి-

మహంకాళమ్మ జాతర

ఈసంవత్సరము సికింద్రాబాదయందలి మహంకాళమ్మజాతరయందేలాటి పశుబలి జరుగక సాత్వికపూజలు జరిగినటుల తెలియుచున్నది-

---

వార్తలు

మానిక్ నగర్ అల్లరి

జహీరాబాద ౨౨-౧౦-౪౬

౨౧ తేదిన రాయెరాజమోహన్లాలు స్పెషల్ మేజస్ట్రేటుగారు పైయల్లరియభియోగమిచ్చుటవిచారించిరి-నేరానుకూల సాక్ష్యములకడ్డుపవాఙ్మూలములు లిఖింపబడినవి-నేరస్థులపక్షము వారి సాక్షుల వాఙ్మూలములు లిఖింపబడినవి-నేరస్థులప్రార్థనపై హైదరాబాదునగరమునందు విషయము చర్చించుటకొక తేది నిర్ణయింపబడినది_

మోతీమహాలు దురంతము

హైదరాబాద ౨౨-౧౦-౪౬

౨౧ తేదిన రాయెరాజమోహన్లాలు స్పెషల్ మేజస్ట్రేటుగారివద్ద మోతీమహాలుదురంత విచారణయందు పోలీసువారు తెచ్చినవల్లరియన గా మహమ్మదుజమాఖాన్ సర్కిల్ యిన్స్పెక్టరు.నాయుడు, హైస్ట్రిగేషియర్. నూరల్ హాదీ,మహమ్మదుహుసేన్ చిత్రకారుల వాఙ్మూలములు గైకొనబడి నేరస్థులపక్షమునుండి క్రాస్ సవాల్సు వేయబడినవి-

నేరస్థుల నిర్బంధము


ఫాల్కి- ౧౯-౧౦-౪౬

బిదరుజిల్లా మందలివర్లోస్తాగ్రామమునందు జరిగిన హిందూమహమ్మదీయ సంఘర్షణసంబంధమున పారిపోయిన నేరస్థులలో నేడెచ్చట అబ్దులుఖాదరనువాణ్ణి నిర్బంధించి పోలీసు తీసుకవెళ్లెను- సంగతివారికై శోధన జరుగుచున్నది-

జమానతుపై విడుదల

హాలిఖేడ్ ౧౯-౧౦-౪౬

పాటోగా యిలాకాయందలి హాలిఖేడ గ్రామములో జరిగిన అల్లరులందు నిర్బంధింపబడిన అరుగురుమహమ్మదీయ నేరస్థులు నేడు జమానతుపై విడుదల చేయబడిరి-



స్త్రీ సాహసము

మెదకుసెషన్ న్యాయస్థానమునందొక హత్యాభియోగము విచారింపబడుచున్నది: విషయమిటులగలదు:-

౧౭ అర్ధరాత్రి తేదిన ఉదయము ౧౧గంటలకు మహమ్మదుగౌస్ అబ్దుల్లా అతనిభార్యయగు మహమ్మదీ బేగమ్ యొక్క అబ్దుల్ బిల్సా అనువాని గాయపరచుటచే రెండవరోజు మరణించెను-ముద్దాయిలను నిర్బంధించి పోలీసు చాలాన్ చేయ అభియోగము సెషన్సుకు బంపబడెను.సెషన్సువందు ౧౪గురి వాఙ్మూలములుగైకొనబడెను-నేరారోపితరాలగు మహబూబుబీ తనవాఙ్మూలమునందుననిట్లు చెప్పినది: అయ్యస్సు ౨౨ సం॥లు- నాభర్తతనకు ౧౦సం॥లనుండి పోషించెను-చంపబడినవాడు నాతో దుష్కార్యముచేయ ప్రయత్నించెను- అందుచేత నేనుకత్తితో పొడిచిన వాడుమరణించెను- నాభర్తయున్ను కేవలమునామాటపై నిర్బంధించిరి-నారాసమయమునందులేకుండిరని చెప్పిరి మరొక తేది విచారణకై నిర్ణయింపబడినది-

BUILT TO LAST

ఈ "ఇండ్" అలారం వెష్టెండు సిద్ధపరచినది. ఇక్కడ అందమైనది. మంచిమన్నికగలది. ప్రత్యేకముగా యీదేశమునకే తయారు చేయబడినది. లోపలి మరలు గట్టివి; బహుకాల ముపయోగపడును శాస్త్రోక్తముగా గలవు. దీనికి అలారము ఇచ్చినప్పుడు విడివిడిగా గలదు. "ఇండ్" నే కొనుడు. ఈవెష్టెండు కీర్తిరాజము. దీనికి గ్యారంటీగలదు

POWERFUL 30-HOUR MOVEMENT

జాగ్రత—"డయలుపై పూర్తిగా, "వెష్టెండు వాచ్ కంపెని" పేరు, ఇలవిలాసముపై "డబ్ల్యు" చుక్క మార్కు లేనిచో అది వాస్తవమైనది కాదు.

ఈ "ఇండ్" అలారం అవిచ్ఛిన్నము విడివిడి. అరవిధ డైలు మరియు రేడియం డైలు మరాలు ఉచిత వివరణ పత్రముల కై వ్రాయుడు,

వెష్టెండు వాచ్ కంపెని
బొంబాయి
కలకత్తా.

WEST END "IND" ALARM

CONTINUOUS INTERMITTENT ALARM

WEST END WATCH Co
BOMBAY CALCUTTA

ప్రకటన

ఇందుమూలముగా అందరికి తెలియచేయుట యేమనగా నామేనల్లుడగు గంటె శంకరయ్య వ॥ పుల్లయ్య జానంపేట గారు, నావద్ద కొన్నిరోజులనుండి యిల్లిటముగా యుంటూవచ్చెను. నాకుమార్తెనిచ్చి వివాహముగూడా చేసితిని. కాని ఒకసంవత్సరముక్రిందట నావద్దనుండి వెళ్లిపోయినాడు. ఎక్కడయున్నది జాడగూడ తెలియదుకాని కొన్నిరోజులనుండి హైద్రాబాదులో వుంటూ అక్కడక్కడ అప్పుచేస్తూయున్నట్లు తెలుస్తుంది. సదరు శంకరయ్యచేయు అప్పులకుగాని వ్యాపారమునకుగాని నేనేమాత్రము బాధ్యుడనుగాను. నాపేరునుబట్టి అతనికి ఎవరును అప్పుయివ్వగూడదు. నా ... యేమాత్రము లేదు. అందరికి ... లందులకు యీప్రకటన చేయుడైనది.

గాజులపాటి రామచంద్రయ్య,
మునిసిపాలిటం, పంచిబురాకు హైద్రాబాదు.

డోంగ్రే గారి
బాలామృతము
బలహీనమైన
బిడ్డలకు
పుష్టియును
బలమును
ఆరోగ్యము
నిచ్చును.

బలపపురాతి సున్నము

యొక్క ప్రఖ్యాతి దాని మంచితనమనే అస్త్రములో ... గానసగును.

బలపపురాతి సున్నముచే వేయబడినకప్పు తక్కువలోతక్కువ నూటికి ౨౦సంవత్సరములు చౌకపడును.

ఘట్టితనము మరియు కట్టడపు సౌకర్యములలో నూరు రెట్లుయెక్కువ.

మా గోడాములో చూచి పరీక్షించుకొనవచ్చును.

1 కప్పుమీద నీళ్ళు నిలిపి చూడుడు. 2 బరువువేసి చూడుడు.

హైదరాబాదు మార్బుల్ వర్క్సు
Saba హైద్రాబాదు-దక్కన్.

మీబిడ్డతల్లులకు
ఆయుర్వేదభూషణ పండిత నోరి రామశాస్త్రులవారి

క్షీరవర్ధని

(రిజిష్టర్డు)
క్షీరవర్ధని
ఇచ్చి
మీబిడ్డలను తల్లిపాలతోనే పోషింపుడు. తల్లిపాలవలన పెరిగినపిల్లలకు లివర్ అండుస్ప్లీన్ వ్యాధులురానేరవు, పిల్లలపాలిటి కామధేనువు. తల్లులపాలిటి వరప్రసాదిని. తండ్రికివ్యయముతగ్గించును

ఆయుర్వేదనిలయం బెజవాడ

స్టాకిస్టులు:- మెసర్సు కింగ్ అండుకో, కెమిష్టు,
అఫ్జల్‌గంజు హైద్రాబాదు-దక్కన్.
25A. బన్సీలాలుపేట, సికింద్రాబాదు.

మ. ఘం. వ. నైజాంస్టేటురైల్వే

నోటీసు

31 అప్ 32 డౌన్ బండ్లుఉస్మాన్‌పూరువద్ద 1ఆగస్టు 1937 నుండి ఆగుట

1 వ ఆగస్టు 1937 ఆదివారమునుండి ఉస్మాన్‌పూరులో పరీక్షార్థము ఒకనిముషము సేపు, ప్రయాణీకులు ఎక్కుటకు దిగుటకు యీబండ్లు ఆపబడును. బండ్లు ఆస్టేషన్‌నుండి పోవుకాలము.

	31అప్-	32 డౌన్
ఉస్మాన్‌పూరు పోక.	19-5	6-14

సికింద్రాబాదు దక్కన్
23 జూలై 1937

బైఆర్డర్
పి. డబ్ల్యు. వాట్సన్
చీఫ్. ట్రాఫిక్ సూపరింటెండెంటు

కావలెను

ఈక్రింది స్థలములందు "గోలకొండ పత్రిక" విక్రయించుటకు పలుకుబడిగల యేజంట్లు కావలయును. వెంటనే వివరములకు వ్రాయుడు:—

భువనగిరి, మహబూబాబాదు, నల్లగొండ, కరీంనగరము, జనగామ, మహబూబునగరం.

మేనేజరు
గోలకొండపత్రిక

బ్యాంకు కార్యదర్శి నిర్బంధము

హైదరాబాదు సహకారసంఘుల బ్యాంకునందలి ధనాపహరణ అభియోగ సందర్భములో ఆబ్యాంకు కార్యదర్శియగు వాహిద్ మొహియొద్దీన్ అనువానిని పోలీసువారు నిర్బంధించిరి- బ్యాంకునందు ౭౦ వేలరూప్యములపహరింపబడినవి. ఫవుజ్దారీఅడాలునుండి విచారణకై పోలీసుకు వారంటుజారీ చేయబడినవి

వినోదాలు

చాకా ముక్కు శాస్త్రి

"పుట్టనిబిడ్డకు పుట్టెడుపేర్లట!"

అనుమానంత జ్ఞాపకానికరస్తున్నాది. హాలెండు రాణియగుజూలియానా గర్భిణియని వినగానే వారిలో రెండుపార్టీలు బయలుదేరాయి. ఈసంగతివిచారించాలి రాణీగారికి తల్లి అడపిల్లపుట్టిరాజ్యమేలి వారెండులో పూర్వంనుంచి వస్తున్న స్త్రీపరిపాలన సాంప్రదాయం నిలబడితే బాగుండునని కోరుతుంది. కాని రాణిగారిభర్త దేశంలో యువకపక్షంవారితో ఏకీభవించి మగపిల్లవాడుపుట్టి రాజైతేబాగుండునని కోరుతున్నాడు. ఈకోరికలెట్లున్నా దేశంలో ఈరెండుపక్షాల అభిప్రాయాలవారలూ వేరవేరక్లబ్బులను ఏర్పాటుచేసికొని తీవ్రవాదంలోకి దిగటంచిత్రం!

* * *

వ్యర్థంచదువు

జపాను ముఖ్యపట్టణంఅయిన టోకియోనగరంలో ఇంపీరియల్ యూనివర్సిటీఅను విశ్వవిద్యాపీఠముంది. ఆవిద్యాపీఠాధికారులకు ఒక విచిత్రశిక్షవచ్చింది. దాన్ని రాసినవాడు ఆవిద్యాపీఠం చదువుచదివిన ఒకపట్టభద్రుడు. వాడికిరికనోపాధి ఏదీదొరక్కపోగా తనచదువంతయూ వ్యర్థమైన చదువనిచెప్పి దానికైతాను ముట్టచెప్పుకొన్న రూ ౧౦౦౦౦లూ తనకువాపసుచేయవాల్సిందనికోరినాడు. కానివిద్యాపీఠాధికారులు, అతడికి జీవనోపాధిదొరక్కపోతే విద్యాపీఠాధికారులతప్పేమీలేదుకనుక డబ్బువాపస్ చెయ్యవాల్సినపనిలేదని తీర్మానించుకొన్నారు. అధికారులబ్బిచ్చినా ఇవ్వకపోయినావాడిబాబు విషయం మాలోచనచేసి తీర్మానించడానికి శ్రమపడడమునేడే భారతదేశపరిస్థితులకీ స్వతంత్రంగాఉండే ఇతరదేశాల పరిస్థితులకీగల భేదాన్నిచూపిస్తుంది. భారతదేశంలో అట్లాబాబు ఎవరూరాసి ఉండలేరు. రాసినా, అదిబుట్టదాఖలై ఉండేదేమో!

* * *

యూరోపియనులక్రోధం

ఇపుడు భారతదేశంలో బ్రిటిష్ హైకమిషనర్ శాస్త్రిగారివలెనే కాంగ్రెసువాదులంటే చాలాచిత్రంగానేఉంది. ఎవడిదిచూచినా ఈశాస్త్రిగారు భారతదేశక్షేమాన్నే ఎప్పుడూచింతిస్తూ, తనవిధులలో శ్రద్ధగా ఉంటున్నట్లు కనిపిస్తాడు అథవకు కాంగ్రెసువారుకూడా లిన్లిత్‌గోగారికి భారతదేశానికి క్షేమంచెయ్యవలెనని ఉండేశ్రద్ధను మనముతెలసికొన్నకూడదులన్నారు. దానికి ఇదివరలో కనపడని దర్శనాలు కాకుండా ఇపుడింకో కొత్తదర్శనం— ఇదెంతవిజమో గానీ— కనపడుతున్నది. అందులోని "న్యూస్ రివ్యూ" అనేపత్రిక కలకత్తాలోయూరపియులకు ఈశాస్త్రిగారు ఏమాయిష్టంకానట్లు— చెప్పుతున్నాది. వాళ్లకు అధికారవిధులెట్లాపోయినా, నిశ్చింతగా తమతోకూడ కలిసిమెలసి డిన్నర్ పార్టీలతోను, భారతదేశీయులను నిందించుటతోను, కాలంగడిపే శాస్త్రిగారు కావాలె. కలకత్తాలోఎక్కడెక్కడోఉండే ఆంగ్లో యిండియనులు "బెంగాలు క్లబ్బు"కు పోకుండాఉంటారు. అక్లబ్బువారు శాస్త్రిగారిని విందుకుపిలిస్తే, శాస్త్రిగారు "నేను భారతదేశానికి భారతీయులతో కలిసి మాట్లాడటానికివచ్చానుగాని, యూరపియులతో సుకలవడానికికాదు" అని జవాబుచెప్పినాడని యూరపియులందరు కోపంతో గొణుక్కుంటున్నట్లు "న్యూస్ రివ్యూ" పత్రికలో వర్ణించబడ్డాది. ఈశాస్త్రిగారేకాదు కొన్నినెలలక్రింద ఒకసంస్థానాధిపతి వారివద్దనావిందైపోగా, "నేనిప్పుడు రైతులసమస్యలవిషయంలోనున్నాను. నాకు ప్రభువులకు దర్శనంఇచ్చేదానికి అవకాశంలేదు." అనిచెప్పినట్లు ఒకవార్త వ్యాపించింది! ఎవరు కనుక్కోగలరు, ఈశాస్త్రిగారి వ్యవహారమే! వారిసత్యంకల్పాన్ని అనుసరిస్తున్నదో, లేక ఏదోరాజకీయవిధులను సాధించుటకై చేయబడినవేషమో!

* * * *

గుసగుసలు

ఈమధ్య హైదరాబాదులో కొన్నిపరిపాలనశాఖలకు యూరపియనులు రాబోవుచున్నారని గుసగుసలు బయలుదేరినాయి. ఈ యూరపియనులు బ్రిటిష్ఇండియాలో కొలంబాల్డీను కొని అక్కడ కొలువుపదవీవిరమణవల్ల, ఇక్కడికిపంపబడుచున్నవారా ఏమి అని కొందరు అడుగుచున్నారు.

దరిద్రనారాయణుని ప్రళయతాండవము

[౧౨ వ పేజీ తరువాయి]

చూచిన మనదే అధ్వాన్నమైయున్నది. ఎట్లన-౧౯౨౨లో వ్యవసాయపరిశ్రమవల్ల ఆదాయము.

దేశము	ప్రతివాని పొటు ఆదాయము
ఇండియా	౪౧ రూ
ఇంగ్లాండు	౫౩౭ ,,
అమెరికా	౧౦౦౩ ,,
కెనడా	౭౫౧ ,,
జపాను	౨౩౪ ,,

అన్నివిధములైన ఆదాయములనుకలిపి సారాసొటుగావిభజించి లెక్కించిచూడగా ప్రతిమనిషికి సాలీనా యీవిధముగా మిగులుచుండునని అర్థశాస్త్రజ్ఞులు లెక్కలుకట్టినారు.

దేశము	ప్రతివాని పొటుఆదాయము రూపాయిలు
(బ్రిటిషు)ఇండియా	౭౨
జపాను	౨౪౧
ఫ్రాన్సు	౬౩౬
ఇంగ్లాండు	౧౦౯౨
కెనడా	౧౨౬౭
అమెరికా	౨౦౫౩

మరికొందరి అంచనా ప్రకారమిప్పుడు ఇండియాలో ప్రతివానిసగటు సంవత్సరాదాయము ౫౦ రూ. మాత్రమే.

దరిద్రునిభూమిలో పంటలుకూడ దరిద్రముగా నేయుండును. వివిధదేశములలో ప్రతిఎకరాను పొటుపై పండుపంటలయొక్క యీప్రకారమని నిర్ణయించినారు.

దేశము	బియ్యము పౌండ్లతూకము	గోధుమలు పౌండ్లతూకము
ఇటలీ	౪౬౦౧	౧౨౪౧
జపాన్	౨౪౬౪	౧౫౦౭
ఈజిప్టు	౨౩౫౬	౧౬౭౭
అమెరికా	౪౧౧౨	౯౪౩
ఇంగ్లాండు	...	౧౭౧౨
జర్మనీ	...	౧౪౪౦
ఇండియా	౧౩౭౪	౬౭౨

సైనిక వ్యయము

బ్రిటిషుఇండియా ప్రభుత్వమువారు ప్రతిసంవత్సరమును వచ్చునట్టి ఆదాయములో శాల్గవభాగము సైన్యముపై ఖర్చుపెట్టుచున్నారు.

"ఆర్థికముగా చూచినట్లైన సైన్యముపై అగునట్టి వ్యయము, వ్యయము లన్నింటిలో అత్యంతదుర్భరమైనట్టిది(Mostburdensome) —సర్ వాల్టర్ లేటిన్."

బ్రిటిషిండియా ప్రభుత్వమువారు మొత్తము దేశాదాయమును ఏవిధముగా వ్యయము చేయుచున్నారో కనుగొందము.

	నూటికి	
సైన్యముపై	౨౫	పాళ్లు
ప్రభుత్వఋణము చెల్లింపునకు	౨౫	,,
పోలీసు, జైల్లు న్యాయస్థానములు	౯	,,
పరిపాలన(General administration)	౬	,,
సివిల్ పనులు [Civil works]	౬	,,
వ్యవసాయము, అడవులు	౪	,,
విద్య ...	౬	,,
ఆరోగ్యశాఖ	౨	,,
చెరువులు,కాలువలు (Irrigation)	౩	,,

బ్రిటిషిండియాలోని విద్యకూడ ప్రపంచములో కనిష్ఠస్థానమునహించినది. నూటిలోరామందిమాత్రము వ్రాయుటకుచదువుటకు నేర్చినవారు. ఇప్పుడుండుబళ్లను విభాగించిచూడగా ౧౦౩౬మంది కొకబడిచొప్పునకలదు. ప్రాథమికబళ్లనుమాత్రమే విభాగించిచూచిన ౧౩౨౯మందికొకబడియున్నది. విద్యపైనూటికి ౬రూపాయిలుమాత్రమే ఖర్చుపెట్టుచున్నారని పైనచూపింపబడినది. మనదేశమందును ఇతరదేశములందును ప్రతిమనిషిపై విద్యకొరకుగాను ఎంతఖర్చుపెట్టబడుచున్నదో చూతుము.

దేశము	ప్రతిమనిషిపై ఖర్చు
బ్రిటిషిండియా	౧ రూ
జపాను	౧౧ ,,
ఇంగ్లాండు	౩౨ ,,
కనడా	౪౭ ,,
అమెరికా	౬౫ ,,
రష్యా	౧౫౭ ,,

మరణములు

మనము చచ్చుటయందు అతివైవిధ్యా లనలావిశదమైపోయినది. ఇంకను అనుమానముండిన మనదేశము నిజముగా చచ్చేవారి సంఖ్యనుగూడ నూడుడు. ౧౯౨౦నుండి ౧౯౩౦వరకు చచ్చినవారిని లెక్కించగా ౧౦౦౦మందిలో ఏదేశములలో ఎంతమందికో వివరముగను.

ఇండియాలో	౨౪
ఇంగ్లాండులో	౧౨౪
అమెరికాలో	౧౧౧
జర్మనీలో	౧౧
ఫ్రాన్సులో	౧౬౧
జపాన	౧౭

ఆయుర్దాయము మనదేశనష్టము అర్థాయుష్యమైనాబాగుండేది. అదికూడాలేదు. చతుర్థాయుష్యమేమనకు మిగిలినది- ప్రతిదేశములోను చనిపోవువారలవయస్సునుకూడి చచ్చి-వారిసంఖ్యతో విభాగించి జనులసొటు ఆయుర్దాయమునునిర్ణయింతురు. ఆ లెక్కప్రకారము మనసరిగలని ఇతరులతో పోల్చిచూచుకొందము-

దేశము	ఆయుర్దాయము
బిటిషిండియాలో	౨౬ ద౯౧ {అనగా-దశకము, ద౯ అనగా ౧౦౦లో ౯పాళ్లు]
ఇంగ్లాండులో	౫౪ద౬
అమెరికా	౫౬ద౪
జర్మనీ	౫౯ద౪
ఫ్రాన్సు	౫౦ద౫
జపాను	౪౪ద౫

ఇంక చెప్పవలసినదేమున్నది? పాఠకులే ఆలోచించుకొని తాము దేశసేవకెట్లుపయోగపడుదురో నిర్ణయించుకొనవచ్చును.

వైద్యము ఆరోగ్యము

శ్వాస కోశ దహ జన్యము

డా. పింగిలి లింబాద్రిరెడ్డిగారు

ఆంగ్లమున న్యూమోనియా, యూనానిలో జాతుర్రయ యని దీనికి నామములు. ఆయుర్వేదరీత్యా యిది కఫక్షేయ మనబడుచున్నది.

ఈవ్యాధి మహాభయంకరమైన అపాయకారియైనది. సాధారణజ్వరములతో ప్రారంభమగును. పొడిదగ్గు, లేక జలుబు యుండినట్లుండి. శ్లేష్మము [కఫము] రొమ్ము కంఠమున సాగి శ్వాసకోశముల స్వాధీనము తప్పునట్లు చేయును. వేడిమిమించి (యుష్ణమానము లెక్కించిన ౧౦౪-౧౦౫ వరకుగూడానుండును) డి ౧౨౦ నుండి ౧౩౫-౧౪౦ వరకు నాడి నడచుచుండును. ౨౫-౩౦ వరకు శ్వాసగతి క్రమించును. శ్వాసకోశ దాహమేర్పడిన రొమ్ముపై చెవినిపెట్టియైన శబ్దగ్రహణ యంత్రముతోనైన పరీక్షించినచో నీటిలో బుడగలు వృద్ధి తేలుచు విచ్చుచున్నట్లు శబ్దమగును. ఒకప్పుడీశబ్దము ఒకేమారుగు [శ్వాసకోశము]లోను మరొకప్పుడు రెండు వైపులను ఆవరించును. అప్పుడు ప్రాణమే జాగ్రత తీసికొనవలసియుండును. టలలోనే శ్వాసనిరోధము ప్రాణముల హరించును.

ఈవ్యాధి స్త్రీలకన్న పురుషులలో- బాల వృద్ధులకన్న యౌవనులలో చాలవరకు నెక్కువగా కలుగుచుండును.

ఈవ్యాధిని తెలిసికొనుటకు పైసూచనలేకాక ఇంకను చాలవరకుగలవు. ముఖము ఎర్రబారును. కనులు నెర్రనగు. చూపులో భేదమగును. కంఠమున చెంపల్లందకనుపొట్టలపై ఒకొక్కప్పుడు చిన్నచిన్న పొక్కులు బహుచిన్నవి ఏర్పడును. వ్యాధియావరించినతోడనే రోగి బలక్షీణమై నిస్త్రాణజెందును. తల నెప్పి ముకలు నొప్పులుండును. దగ్గు బహుఆయాసముగా నుండును. దగ్గు బహుఆయాసముగా నుండును. జిగురైన నల్లనిపచ్చని వర్ణములో శ్లేష్మము (శ్లేష్మ) పడును. మూత్రము ఎర్రనై బహుకొద్దికొద్దిగావచ్చును. రక్తము బికిపోవును.

ఈవ్యాధి ముఖ్యముగా జ్వరగతుల నుపేక్ష జేయునిస్థితిలో- రొమ్ముపై భారముపడుచుండి దను- సాయి మొదలగు మరలవాటులలో శ్వాసకోశముల బలహీనస్థితి చిన్నతనములో పొగపీల్చుట- ఇతర శ్వాస కోశ సంబంధ వ్యాధులతో కలుగుచుండును.

ఆయుర్వేద క్రమచికిత్స

జ్వరము శీతోష్ణభేదములుగమనించి జ్వర దాహమును తగ్గుటకుగాను చరకాచార్యుల వాక్యమురీతిగా

శ్లో॥ అభ్యంగాశ్చ ప్రదేహాశ్చ, పరిషేకాం శ్చకారయేత్, యథాభిలాషిం శీతోష్ణం. విభజ్యద్వివిధం జ్వరం॥

అనుసారముగా అభ్యంగపరిషేకాదుల చే ఆనుసారముగా ఇట్టి ఉపచారము చే తృప్తివంద నగ్నవలయును. ఇటనే సుశ్రుతాచార్యవాక్యముగా,

శ్లో॥ క్రమాన్మరుత్పిత్తకఫాః సర్వత్ర సదృశే బలే వాతాదీనాం యథా పూర్వమ్యత్న స్వాభావికం ఊపచేరాశరోప్యర్థ మనుపే వప్రమాణయత్, యథోపన్యాసతః ప్రాప్తమాదాదోషభిషగ్జితం, నేత్రుంగేవవృక్షిణి సమం నెవ్యపరాజయః॥

ఉపమసముకూడ ఇక్కడ గా చెప్పినాడు. దోషములు [౩]ను సమానములేయైనను వాతమే ప్రధాన్యముగాన దానినే ప్రథమమున నుపసంహరించుటకుగాను అమాశయమును శుద్ధిపచి అప్పై పక్వాశయమునందుగల దోషములను చికిత్సించుట యుక్తము అని,

కావనే-శస్త్రకర్మచేసి (ఎనిమా) మలదోషములను బయల్పరచవలెను. అందు వాతే ముపశమించును. తోడనే పిత్తము-శ్లేష్మము తగ్గుట కవకాశముగను. ఇట్లే చేయదగినది,

శ్లో॥ స్థానతః కేచిదిచ్ఛంతి ప్రాక్తావచ్ఛ్లేష్మణోవధం। శిరస్సురసికంఠేచ ప్రలిప్తేన్నరుచిః కుతః॥

శిరస్సు-వక్షస్సు గళమున శ్లేష్మము నిండియుండుచో అన్నపానాదులయందు దేహాత్రేము కలుగదుకాన తొలుత కఫహారచికిత్స నిచ్చుగ... కఫము తొలగినగాని అన్నపానాదులనొనర్పవలెను. అన్నపానాదుల నాముల... నేయౌషధమునైనను ముల తోగాని సులువుగా లోనకిచ్చి తీర్ణింపజేయుటకు వీలగును- పైవాక్యమనుసరించి-

శ్లో॥ తస్మాదాదౌ కఫోమూత్యః కాయద్వారాద్రశోహిసః॥

కావనే అన్నగలకఫమునుభేదించి ఆపై:

శ్లో॥ మస్యస్థాయ యతఃపిత్త మాశుకొటిచ చింత్యతే॥

అనునట్లు శరీరమధ్యమునందావరించిన పిత్తోపశమనకొందరు గ్రంథ-తంత్ర-కారులమతము భిన్నముగానున్నది. ఆదేమన- వాతహారమునకు ప్రథమస్థానమిచ్చుటకన్న వాతహారచికిత్స శ్లేష్మ-పిత్త చికిత్సానంతరమే యుచితమని- కొనః-

ఈవ్యాధిప్పుడమాత్రము అత్యుగ్రతపైతుల దప్పు ప్రథమమున వాతహరమునకుగాను అనగా- అమాశయమునసే దోషము జ్వరకారకమునకు ప్రధానమైయుండునో అదానినే ప్రథమచికిత్సనించి మలకోశమును శుద్ధిపరచుటకుగాను కర్మజేయుటే యుక్తమని:---

చికిత్సకగుయోగములు ఆయుర్వేదవేత్తలకిట నొచెప్పుట చర్వితచర్వణము. ఏల. నన? ఆ ఔషధములు దేశ కాల (ప్రకృతి) యోగ్యత అనుసరించి పెక్కు యోగములు ఆయుర్వేదగ్రంథములందు విరచింపబడియున్నని.

రోగపూర్ణవిశ్రాంతినొసగి రొమ్మునను పట్టులపైపులనుండి వచ్చునట్లు రొగులలో ఉబ్బిస్ఫూర్తితో బట్టచుట్టియుంచవలెను.) అనిత్యని గాలి తాకకుండునట్లు జాడవలెనక్కువగా నవునగు పండసాదుల శ్వేతప్పాదుల తత్ తదనుకూల దోషహరమయుక్తముగా లోనికివ్వవలెను. వేడిపాన్యసేన్యత జేసియిచ్చుచుండుటయుక్తము పైపట్టీలు అవసరమునుబట్టి మార్చవలెను.

...నముగానున్న బలకలమైనట్టి తేలిక ...ంసరసముల నొసంగుచుండేది---

...(యూనాని వైద్యము) కూడ ఆయుర్వేదముగనే తోచుచున్నది- ఏలననగా: ...కి కఫహారములను, వాతహారములును ...త్సల నేర్పాసినాడు. అందాప్రాంత్య ...గుణముగునట్లుగా రక్తమోక్షణము అ...లభేదించుట చెప్పియున్నాడు. అం... ఆయుర్వేదముగూడా "యథా ...రాంవిద్యే దశాంతౌ విషమజ్వరే" అని ...ది. జ్వరముశమించకున్నచో ఆయూదో...

పానుగుణములైన సిరలను వేధించుమని యున్నది. అంతేకాదు జ్వరముగకగతమేనైయుండి శీతోష్ణస్నిగ్ధరూక్ష చికిత్సలచే జ్వరముతగ్గకున్నచో,

"శీతోష్ణస్నిగ్ధరూక్షాద్యైః జ్వరో యస్యన శామ్యతి। శాఖానుసారీ తస్యాశు ముంచేద్బాహ్వోః క్రమాస్సిరాం॥

శీఘ్రముగ చేతులలోనుండు శిరలను కుడిచేతిశిరను అపై నెడమచేతిశిరను వేధించి రక్తము తీసివేయవలసినదిగా చెప్పినాడు.

కావున నీవ్యాధిపట్ల వైద్యుని అనుభవమునుబట్టి నడచుట చాలయవసరము.

ఆంగ్లేయ వైద్యానుసారముగా చూచినను ప్రథమమున వస్తి (ఎనిమా) అప్పై శ్లేష్మ- పిత్తహరములు యొసంగుట- అంటీఫ్లాజిస్టిన్ మొదలగుపట్టీల నెమురొమ్ముపై వేయుటకలను.

జ్వరహారములకుగాను తిక్తరసములగు టించర్లను- శ్లేష్మహారములకుగాను, భేదివమన కరములగు ఇకాప్యూకజా వైనంలు ఉపయోగించుటకద్దు.

అనాదియము మనఆయుర్వేదవిద్య యొకల వీరెల్లరును తమభాషలోకిమార్పుకొని వాడుచూపివఆదరము ప్రశంసార్హమే. కాని మనఆయుర్వేదవైద్య పాఠీలులందరు ఇట్టివ్యాధులకు తగినఉపచారాద్యౌషధముల నిప్పుడిప్పుడే ఆయుర్వేదశాస్త్రక్రమముపయోగమునకు తెమ్మచూ దేశమునకు మేలుగూర్చుచున్నారని తెల్పుటకు తముదావహము. దీనిని మనరాష్ట్రములో రాణింపునకుదేగలిగి ప్రభుత్వశ్రద్ధ గానరాకుండుటయెంతయో దేశీయుల అదృష్టము.

నోటు: ముందు ఈవ్యాధికనుసు చికిత్సల క్రమముగా ఆయుర్వేదరీత్యా- యూనానీ- ఆంగ్లేయ (హోమ్యోపతి- ఎలోపతి, - క్రమక్రమముగా ప్రకటింతును. ...వారి అనుభవక్రియాత్మ... భాషభేదములు లేక కెమోఫ్ఱాక్షణ వెలిబుచ్చెదరని ప్రార్థన.

యూనాని వైద్యాలయము

అమర్రాదు నెలయందు వివిధ యూనాని వైద్యాలయములలో ౯౦౩౯౯ రోగస్థుల కుపచారము జరుపబడినది. వివరము లీటులగలవు.-

సదర్ షఫాఖానా	౩౧౦౭౬
హుస్సేని ఆలం	౬౭౩౦
బేగం బజార్	౯౪౩౧
చంచలగూడెము	౬౧౦౦
హరిబౌలి	౭౯౧౬
ముసదుపురము	౩౯౩౩
కాచిగుడెము	౫౯౭౭
ఫతేదర్వాజ	౫౩౦౫
మహేశ్వరము	౫౧౩౭
అఫ్జలుగంజ్	౭౦౪౩

(ప్ర. శా.)

బొంబాయి ఆరోగ్యము

ఈరాష్ట్రమునందు ౧౫జూలైతో అంతమగు వారమునందు ఆరోగ్య మిటులుండెను.

కలరా

వ్యాధిగ్రస్తులు	మరణించినవారు
౪౩౪	౧౩౯

నాసికుజిల్లాలో ౧౯ గ్రామములకు వ్యాధి ప్రారంభమైనది. జిల్లామందు ౭ ప్రత్యేక వైద్యులు పర్యటనము సల్పుచు సోవనము లొసగుచున్నారు.

౧౪౪౯౫ మంది కలరా నిరోధకము గా కలియ్యబడినవి.

ప్లేగు

౧౪

౯౩౦ మందికి టీకాలివ్వబడినవి.

మశూచి

౧౦౭	౩౫

౧౯౪౭౦ మందుబుడ్లు బెల్గాం వ్యాక్సిన్ సంస్థనుండి వివిధ ప్రాంతములకు పంపబడినవి.

విషమజ్వరము

౯	౪

అహమదాబాదు, షోలాపురములందుకన్న బొంబాయి నగరమునందే ప్రబలముగా గలదు.

చలిజ్వరము

కనరాజిల్లాయందు నియమింపబడిన వైద్యశాఖాధికారి గ్రామములందు పర్యటనము సలిపి ౯౯గురికి ఉపచారమొనర్చిరి.

(బొం. ప్ర. శా.)

కావలెను

ఆర్యసిద్ధాంతము దెలిసిన యిద్దరాం ధ్రయువకులు ఆంధ్రజిల్లాలలో ప్రచారమొనర్చుటకు కావలెను-

వినాయకరావు
బార్-ఎట్-లా
జాంబాగు, హైద్రాబాదు.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu paper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు — నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 12. | Thursdy 29—7—1937 | No. 24

హిందూస్థానపు ఆర్థికస్థితి ౧౦౦ సంవత్సరముల నుండి క్రమక్రమముగా క్షీణించి తుదకు ఈనాడు వ్యవసాయమందు, వ్యాపారమందు, పరిశ్రమలందు అధమాధమమై పోయియున్నది. ఈదుస్థితి కేవలము ఆర్థికమందేకాక అనారోగ్యమందును, ఆయుఃస్థైర్యమందును, దౌర్బల్యమందును, అవిద్యాంధకారమందును స్థిరమైపోయినది. ఒకనాడు హిందూస్థానము వారు నాలుగుదిక్కులలో సముద్రముపై తమ సొంతఓడలలోనే వ్యాపారములుచేసి కోట్లకొలదిధనము గడించుచుండిరి ఒకనాడు ఈదేశముయొక్క సస్యసమృద్ధిని, ధనధాన్యసంపత్తును, గాంచి యూరోపువారు ఆకర్షింపబడి వ్యాపారముచేయ మొదలిడిరి. కాని యీనాడు భారతీయులను విచారించువారే కనబడరు. ఈ దారిద్ర్యమునకు కారణములు ఇదివరకే ఎందరో వ్రాసియున్నారు. అందరికిని తెలిసినవిషయమే! కావున ఏమియు విమర్శనలుచేయక కొన్ని ఆర్థిక సుభాషితములను కొన్నిఅంకెలను మాత్రమే [illegible]రించి మన ఆర్థికదర్పణమును పాఠకులయెదుట నుంచుచు[illegible].

"ఇండియా మన సామ్రాజ్యమునకు [illegible] (-Pivot)-బ్రిటిషు సామ్రాజ్యమునుండి ఊడిన మనము బ్రతుకవచ్చును. కాని [illegible] ఇండియాను పోగొట్టుకొంటిమా మన సామ్రాజ్యమార్తాండుడు అస్తమించినట్లే!!"

—క్రీ. శ. ౧౮౯౫లో కర్జను ప్రభువు వాక్యము ([illegible])

క్రీ.శ. ౧౮౧౫లో ఇంగ్లీషువ్యాపారస్థుల ద్రవ్యము వ్యాపారార్థము ౧౨-౨౫కోట్లసవరనులు వినియోగింపబడెను. ౧౯౧౫లో అది ౩౭౮కోట్ల సవరనులవరకు పెరిగెను.

౧౫౦సంవత్సరముల క్రిందటనే ఈస్టిండియా కంపెనీవారు మనదేశములో చాల సౌజన్యముతో ద్రవ్యమును ప్రజలనుండి లాగినట్లు ఆకంపెనీ డైరెక్టర్లే ఈప్రకారము ఒప్పుకొనిరి

"ఇండియాలోని వ్యాపారముచే గడింపబడిన అపారమైనధనము ఏదేశమందుగానీ ఏకాలమందుకాని కనివినవట్టి అత్యంత క్రౌర్య దౌర్జన్య పద్ధతులచే సంపాదింపబడినది."

పన్నులు

బెంగాలునందు కంపెనీ బహాదుర కాలములో పన్నులఅభివృద్ధి యెట్లుండెననగా–

సంవత్సరము	భూమిపన్ను
౧౭౬౪ (కంపెనీకి పూర్వము)	౮౧౭,౦౦౦ సవరనులు
౧౭౬౫ (కంపెనీమొదటిసంవత్సర ప్రభుత్వములోనే)	౧౮౨౦,౦౦౦ ,,
౧౭౯౧	౨,౬౮౦,౦౦౦ ,,

కంపెనీవారి మొత్తము ఆధీనమందుండు రాజ్యములో

౧౮౧౭	౪౯ లక్షల సవరనులు
౧౮౨౨	౧౩[illegible] ,, ,,
౧౮౫౮	౧౫[illegible] ,, ,,

క్రీ. శ. ౧౭౭౦లో బెంగాలులో మాత్రమే క్షామమువలన తిండిలేక ౧కోటిమంది (మూ[illegible]) మరణించిరి. కాని పన్నుమాత్రము తగ్గుటకు మారుగా హెచ్చెను.

భారతదేశములో

దరిద్రనారాయణుని ప్రళయతాండవము

ఇండియా జారిపోయిన బ్రిటిషు సామ్రాజ్య మార్తాండుడు అస్తమించినట్లే

ప్రపంచములో కనిష్ఠస్థానము మనదే!

ఇండియానుండి వ్యాపారమూలమున ఆర్జింపబడిన ధనమంతయు క్రౌర్య దౌర్జన్య పద్ధతులపైననే జరిగినది

కథచెప్పె అంకెలు

మనదేశమునుండి ఇంగ్లాండునకు స్వర్ణవాహిని (బంగారువరదలు) ఏప్రకారముగా పారుచుండెనో చూడుడు.

క్రీ.శ. ౧౭౦౦ ఆరంభములో } సుమారు ౩౦ లక్షల స[illegible]

ఇతరవిధాదాయములద్వారా [illegible]

క్రీ. శ. ౧౭౫౭ నుండి ౧౭౬౫ వరకు } [illegible]

౧౭[illegible] [illegible] ప్రకటన.

వ్యాపారము

ఒకనాడు ఇం[illegible] యగుచుకూడ మనదేశము[illegible]యులుపోవుచుండెను. కాని ఆంగ్లేయులు భరింపరాని సుంకములు విధించుటచేత వ్యాపారము క్షీణించిపోయినవిధమిట్లుగలదు.

సంవత్సరం	వస్తువు	ఇంగ్లాండుకు ఇండియానుండి ఎగుమతియైన మొత్తము.
౧౭౧౮లో	ప్రత్తి	౧,౨౬౬,౬౦౮ బేళ్లు
౧౭౩౫లో	,,	౩౦౬,౧౨౬ ,,
౧౭౭౨	పట్టు	౯౨౦,౦౦౦ సవరనుల విలువది
౧౭౩౨	,,	౫౮౦,౦౦౦ సవరనుల విలువది

మనదేశములో ఆవులు సమృద్ధిగా నున్నవి. కూలీ విపరీతముగా చౌక. రైల్వే బాటలు నిర్మించుటకై పట్టాల క్రింద కట్టెలువేయుటకు సర్కారు అడవులనుండి సప్లైచేయును. రైల్వేకు కావలసినభూమి ఉచితముగానే దొరకినది. కూలీలు అగ్గువలో అగ్గువ. అట్లైనను ప్రపంచములో కెల్లను మనదేశములో రైల్వేపై విపరీతమైనఖర్చు చేయబడినది. కారణమేమనగా బ్రిటిషు గవర్నమెంటువారు ఇంగ్లీషు కంపెనీలకు గుత్తాలిచ్చిరి, పైగా లాభము రానీ రాకపోనీ నూటికి ౫ప్రకారము వడ్డియిచ్చే జిమ్మేదారి వహించిరి. ఈ విషయాన్ని గురించి క్రీ. శ. ౧౮౭౨లోనే ఒకరిట్లు వర్ణించిరి.

"రైల్వేకగు ద్రవ్యమంతయు ఇంగ్లీషువారిదే. ఇండియాపన్నులనుండి ఎంతకాలము వరకు నూటికి ౫ప్రకారము గ్యారంటీయుండునో అంతకాలము తమద్రవ్యము హూగ్లీనదిలో బలుకబోసినసేమి, రాళ్లరప్పలుగా మార్చివేసిననేమి ఫలితమేమనగా ద్రవ్యము దుర్వినియోగమయ్యెను. ప్రతి మైలుకు ౩౦,౦౦౦ సవరనులు ఖర్చయ్యెను".

—విలియంమాసే.

[illegible] అన్నింటి[illegible] ఖర్చుచేయుచున్నవి–ఎట్లన[illegible]

దేశము	ఖర్చు మొత్తము
ఇండియా	౨౦౬-౩ [illegible]
స్వీడన్	౫౯౦౩ [illegible]
నార్వే	౩౦౦౧ [illegible]
న్యూజీలండు	౪౭౯౫ ,,

కోస్తా వ్యాపారము

ప్రతిదేశమునకు దానివద్దనుండు సముద్రముపై మూడుమైళ్లవరకు అధికారముండును అంతర్జాతీయ నియమన [Maritime Jurisdiction] ఆసముద్రాధికారములో విశేషముగా ఆదేశము వారేవ్యాపారము చేయుట సహజము. ఇండియాకున్నంత సముద్రతీరము బహుశా యితరదేశములకులేదు! అయినను మన కోస్తావ్యాపారము [Constrade] మన దేశసముద్రములో నూటికి ౧౫ట్లే. ఇతరదేశములతో మన నావలు నూటికి ౨ట్లే వ్యాపారము చేయుచున్నవి.

యుద్ధఋణములు

ఇండియా సంబంధములేనియుద్ధములకై యీవిధముగా యిండియాద్రవ్యము ఖర్చుపెట్టబడినది.

సంవత్సరము	యుద్ధము	వ్యయము
౧౮౬౭	అబిసీనియా యుద్ధము	[illegible]౦,౦౦౦ సవరనులు
౧౮౫౬	పర్షియా యుద్ధము	[illegible]౦౦౦ సవరనులు
...	౨వ ఆఫ్ఘన్ యుద్ధము	[illegible]౦౦,౦౦౦ సవరనులు
౧౮౮౨	ఈజిప్టు యుద్ధము	[illegible]౦,౦౦౦ సవరనులు
౧౮౯౭-౯౮	సరిహద్దు యుద్ధము	[illegible],౦౦౦ సవరనులు
౧౮౮౬	బర్మా యుద్ధము	[illegible]౦,౦౦ సవరనులు
౧౯౧౪-౧౮	జర్మను యుద్ధము	[illegible] కోట్ల [illegible]

[illegible] అవసరమైన అవసరాలకన్నింటికి మాయూ[illegible]లుచూపక ఇండియాప్రభుత్వమువారు [illegible]ములు చేసిరి. ౧౯౩౪ సం॥నాటికి ఈఋణ[illegible] ౧,౨౧౨ కోట్ల రూపాయీలవరకు [illegible]చ్చెను.

౧౬౧ కోట్ల మొక్కుబడి

బ్రిటిషువ్యాపారస్థులు మనదేశములో వ్యాపారార్థము వినియోగించుచున్న ద్రవ్యము ౧౪౦౦ కోట్లరూపాయీలు ఇండియానుండి ఈ[illegible]త్తముపై నూటికి ౫రూపాయీల వడ్డీప్ర[illegible] సాలీనా ౭౫కోట్ల రూపాయీలు [illegible]డునకు చెల్లింపబడుచున్నవి. ఇతరవిధ[illegible]లు అనగా ఓడల వ్యాపారలాభము హోం ద్రవ్యము, పెన్షనులు వగైరాల కలిసి సాలీనా ౧౬౧కోట్ల రూపా[illegible] మనము చెల్లించుచున్నాము.

సువర్ణ ప్రవాహము

[illegible]కమునకై భారతీయులు ద్రవ్యము [illegible] తరతరములుగా పూడ్చిపెట్టిన [illegible] గావాడుకొనుచుండిన బంగార[illegible] కావలసివచ్చెను– ఆరేండ్లలోనే [illegible] ఇండియానుండి విదేశములకు [illegible].

	బంగారు విలువ
[illegible]	౬౦,౪౦,౨౫,౧౫౫ రూ.
[illegible]	౬౬,౭౪,౦౯,౩౪౮ ,,
[illegible]	[illegible],౧౫,౩౦,౨౪౬ ,,
[illegible]	[illegible],౨౫,౬౭,౭౦౭ ,,
[illegible]	[illegible],౫౫,౩౬౫ ,,

[illegible] ౨౯౯ కో[illegible] టచ్చిలు [illegible] భారతీయులు అమ్మ[illegible]

పరిశ్రమల[illegible]యైన ఇకమిగిలినది [illegible] వ్యవసాయభూమి.

౧౮౭౧లో [illegible] దొరతనమువారు మనదే[illegible] ముగా నెట్లువృద్ధియయ్యె[illegible]

సంవత్సరం	వ్యవసాయ[illegible] నూటికి
౧౮౭౧	౫౭
౧౮౮౧	౬౧
౧౯౦౧	౬౬
౧౯౨౧	౭౩
౧౯౩౧	౭౪

రైతు ఆదాయము

భారతదేశములోని రైతులఋణములు దినదినమూ పుట్టినాదికి పెరుగుతూ వచ్చెను. ౧౯౩౦లో సెంట్రల్ బ్యాంకింగు విచారణసంఘము వారి అంచనాప్రకారము బ్రిటిషు ఇండియాలో [అనగా దేశీయ సంస్థానములు కాక] రైతుల ఋణము మొత్తము ౯౦౦ కోట్ల రూపాయీలు. అదికూడ యీ ఆరేండ్లలో పెరుగుతూ పెరుగుతూ ౧౫౦౦ కోట్లైనదని అరికట్టే[illegible] అంచెనా! మనదేశములో సాహుకార్లు నూటికి ౧౨నుండి ౭౫వరకు సామాన్యము. నూటికి ౩౦౦ వరకుకూడ అసాధారణముగా వడ్డీలుతీసుకొనుచున్నారు. రైతుల ఋణగ్రస్తతయొక్క ఫలితముగా వ్యవసాయమువల్ల పరిశ్రమలవల్ల కలుగు ఆదాయము విదేశములలో పోల్చి[illegible]

[౧౦వ పేజీ చూడుడు]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyd. Editor K. Balakrishna Reddy